

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**మహాకవి గురజాడ**

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళి

6

# అమల్లోకి జీఎస్టీ 2.0



- సంస్కరణలతో పేద, మధ్యతరగతికి ఊరట
- ప్రజలకు అర్థమయ్యేలా తెలుగులో జీఎస్టీ ఉత్తర్వులు
- 11 జీవోలు ఇంగ్లీష్ సహా తెలుగులోనూ జారీ
- కాపీలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- పాలనను చేరువ చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- చరిత్ర సృష్టించిన వాణిజ్య పన్నుల శాఖ

2

## చిట్టి తల్లీ.. నిశ్చింతగా చదువుకో!

**- కేజీబీవీలో సీటు ఇప్పించే బాధ్యత నాది**

**- కూలి పనులకు వెళుతున్న బాలికకు మంత్రి లోకేష్ భరోసా**



అమరావతి (చైతన్యరథం): కేజీబీవీలో సీటు రాలేదని కూలి పనులకు వెళుతున్న బాలిక జెస్సీకి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం బూదూరుకు చెందిన మీనుగ జెస్సీ దీనస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాలకు మంత్రి లోకేష్ స్పందించారు. ఆ బాలిక చదువుకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేజీబీవీలో సీటు రాలేదని పత్తి పొలాల్లో కూలీగా వెళుతున్న జెస్సీ కథనం నన్ను కదిలించింది. చదువుకోవాలనే జెస్సీ ఆశను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాకు అభినందనలు. అధికారులతో మాట్లాడాను. చిట్టి తల్లీ.. కేజీబీవీలో నీకు సీటు వస్తుంది. నిశ్చింతగా చదువుకో. పరిస్థితులు ఏమైనా కానీ పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరం. పిల్లలను బడికి పంపితే తల్లికి వందనం వస్తుంది. చక్కనైన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు ఇస్తున్నాం. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. మనబడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత మాది. పిల్లల భద్రత -భవితకు భరోసానిచ్చే బడికి మించిన సురక్షిత ప్రదేశం లేదు. విద్యకు పిల్లలను దూరం చేయొద్దంటూ తల్లిదండ్రులను మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.



దాదాసాహెబ్ ఫాల్కే..

## మీకు సముచిత గుర్తింపు

- మోహన్‌లాల్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు

3

## 'నాగరిక్ దేవో భవ!'

- ప్రధాని 'స్వదేశీ' నినాదానికి సంపూర్ణ మద్దతు
- స్వదేశీ వస్తువులనే కొందాం... ఆత్మనిర్భర్ భారత్ సాధిద్దాం
- జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు మేలు: సీఎం చంద్రబాబు
- ప్రధాని నరేంద్ర మోదీకి ఎక్స్ వేదికగా అభినందనలు

2

## స్వర్ణ నారావారిపల్లికి స్కోచ్ గోల్డెన్ అవార్డు

- ప్రతి ఇంటికీ సోలార్ రూఫ్‌టాప్‌తో రికార్డు
- ప్రజలు, అధికారులకు సీఎం అభినందనలు

3

## ఆర్టీటీ సేవలు కొనసాగుతాయి

- కేంద్రంతో మాట్లాడుతున్నాం
- సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి
- పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆర్డీటీ
- మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్
- ఆర్డీటీ నిర్వాహకుడితో భేటీలో మంత్రి లోకేష్ భరోసా

3



## నేడు విశాఖకు సీఎం

**ఈ-గవర్నెన్సుపై జాతీయ సదస్సును ప్రారంభించనున్న చంద్రబాబు**

విశాఖ (చైతన్య రథం): విశాఖలో నిర్వహిస్తోన్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే సదస్సును ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. "సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీమ్‌తో ఈ ఏడాది సదస్సును నిర్వహిస్తున్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, పౌరసేవలు, అగ్రి-స్టాక్‌వంటి అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ఈ సదస్సుకు హాజరై ప్రసంగించనున్నారు. విశాఖలోని నోవోటెల్ హోటల్ వేదికగా జరుగునున్న సదస్సుకు కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ-గవర్నెన్స్‌లో ఉత్తమ ఆవిష్కరణలు, సముద్ర గర్భ కేబుల్స్, డేటా సెంటర్లు, గ్రామీణస్థాయిలో ఈ-గవర్నెన్స్ ఆవిష్కరణలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-గవర్నెన్స్ కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీవంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ముగింపు కార్యక్రమంలో 'విశాఖపట్నం డిక్లరేషన్ ఆన్ ఈ-గవర్నెన్స్ 2025'ను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం విశాఖనుంచి అమరావతి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. శాసనసభ సమావేశాల్లో పాల్గొంటారు. శాసనసభలో వ్యవసాయరంగంపై లఘుచర్చలో పాల్గొని ప్రసంగించనున్నారు. శాసన సభ ముగిసిన అనంతరం విజయవాడలోని వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారు.



## పాక్‌కు మళ్లీ పరాభవం

13

## జీఎస్టీ 2.0.. ఆర్థికవ్యవస్థలో నవశకం

- మంత్రి లోకేష్

3

## పరకామణి దొంగకు అండగా వైసీపీ గజదొంగలు

- వారి గుట్టు రట్టయింది..కోట్లు దోచేశారు
- నిందితుడితో రాజీకి ఎలా అనుమతిస్తారు
- అప్పటి చైర్మన్లు భూమన, వైవీ జవాబు చెప్పాలి
- ఈవో కూడా కుమ్మక్కై దేవుడినే మోసగించారు
- మళ్లీ విచారణ జరపాలని కోర్టు పేర్కొంది
- ఎవరికి ఎంతెంత పంపకాలు జరిగాయో తేలాలి
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమార్



4

# అమల్లోకి జీఎస్టీ 2.0

- సంస్కరణలతో పేద, మధ్యతరగతికి ఊరట
- ప్రజలకు అర్థమయ్యేలా తెలుగులో జీఎస్టీ ఉత్తర్వులు
- 11 జీవోలు ఇంగ్లీష్ సహా తెలుగులోనూ జారీ
- కాపీలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు
- పాలనను చేరువ చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- చరిత్ర సృష్టించిన వాణిజ్య పన్నుల శాఖ



అమరావతి (చైతన్య రథం): కేంద్రం ప్రకటించిన కొత్త జీఎస్టీ రేట్లు ఆదివారం అర్ధరాత్రినుంచీ అమల్లోకి వచ్చాయి. రోజువారీ వస్తువులనుంచి ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, వాహనాల వరకు.. చాలా వస్తువుల ధరలు దిగిరానున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు.. రేపటినుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరలను ప్రకటించాయి. దీంతో వినియోగదారులకు పండగ సీజన్ ఆఫర్లతోపాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసిరానుంది. ఇదిలావుంటే.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఎస్టీ 2.0కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులోనూ విడుదల చేశారు. అన్ని జీవోల బుక్‌లెట్‌ను ఆదివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి, సంబంధిత అధికారులతో రాష్ట్ర పన్నుల విధానంపై సమీక్షించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల చేయడం చరిత్ర సృష్టించేదే. దీనివల్ల సామాన్య ప్రజలు ఇప్పుడు పన్నులకు సంబంధించిన జీవోలను తమ మాతృభాష తెలుగులో సులభంగా చదువుకోగలుగుతారు. వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న వినూత్న నిర్ణయాన్ని తెలుగు రాష్ట్రాల్లోని వేలాది వ్యాపారులు, అకౌంటెంట్లు, అధికారులు, ఉద్యోగులు, నిపుణులు అభినందిస్తున్నట్టు రాష్ట్ర పన్నులు, వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ బాబు ఏ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ 2.0 కేవలం పన్ను సంస్కరణ కాదు. ఇది ప్రజలే ముందనే విధానం. ఇది ఖర్చులను తగ్గిస్తుంది. అనుసరించే విధానాన్ని సులభతరం చేయడంతోపాటు ప్రతి ఇంటిని, రైతులను, విద్యార్థులను శక్తివంతం చేస్తూ.. వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ట్రాక్టర్ల నుండి పాఠ్యపుస్తకాలు, మందుల వరకు ఆదా చేసిన ప్రతి రూపాయీ సుస్థిరాభివృద్ధికి దోహదపడుతుంది. ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు ఇది ఒక మార్పు.

### భారత ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం

సెప్టెంబర్ 21 అర్ధరాత్రి అమల్లోకి రానున్న "జీఎస్టీ 2.0" భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది. ఈ సంస్కరణల ద్వారా అదనంగా దాదాపు రూ.2 లక్షల కోట్ల ప్రయోజనం కలుగుతుందని అంచనా. 'ప్రజలే ముఖ్యం' అనే విధానంతో తీసుకొచ్చిన ఈ కొత్త జీఎస్టీ విధానం ప్రతి ఇంటికీ, రైతులకు, విద్యార్థులకు, వివిధ రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు ఈ మార్పు వల్ల రూ.8,000 కోట్ల ప్రయోజనం లభించనుంది. వస్తువులపై జీఎస్టీని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గింది. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీవంటి వాటిపై పన్ను తగ్గింది. అలాగే, పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్‌వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది.

### మధ్యతరగతికి భారీ లాభం

ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్‌వంటి వాటిపై జీఎస్టీని 28శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతికి పెద్ద ఊరట లభించింది. అంతేకాకుండా, స్వీట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్‌పై పన్ను 5శాతానికి తగ్గింది.

### రైతులకు, కళాకారులకు ప్రయోజనాలు

వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్లపై జీఎస్టీని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఇది రైతులకు భారీ సహాయంగా సహాయపడనుంది. అలాగే, చేనేత, చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి, వారి ఉత్పత్తులైన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాలపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. దీనివల్ల ఎగుమతులు పెరగడానికి అవకాశం లభిస్తుంది.

### పర్యాటకం, ఆర్థిక వ్యవస్థకు బలం

సేవారంగం, హెూటల్ వసతులపై జీఎస్టీ తగ్గించడంవల్ల హెూటల్ ఛార్జీలు తగ్గుతాయి, తద్వారా పర్యాటక రంగానికి ప్రోత్సాహంగా ఉంటుంది.. ధరలు తగ్గడంవల్ల ప్రజల కొనుగోలు శక్తిపెరిగి, ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు) రంగానికి, ఉపాధి కల్పనకు బలం చేకూరుస్తుంది. ప్రజల ఆరోగ్యంపై దృష్టిపెట్టి, కొన్ని ప్రాణ రక్షక మందులు, హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తొలగించారు. ఈ సంస్కరణల వల్ల వినియోగదారులకు రూ.1 లక్ష కోట్ల వరకు పొదుపు అవుతుందని అంచనా వేయటం జరిగింది.

### రాష్ట్రానికి దక్కనున్న ప్రయోజనాలు

ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు జీఎస్టీ 2.0 సంస్కరణలు దోహదపడతాయి. ప్రభుత్వం నిర్దేశించిన 10 మార్గదర్శక సూత్రాలైన పేదరికంలేని సమాజం, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం –ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచస్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతివృత్తుల అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర, డీప్‌టెక్ సాంకేతికత వినియోగంవంటి సూత్రాల సాధనకు సంస్కరణలు తోడ్పడతాయని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నిర్మాణ రంగానికి అండగా ప్రభుత్వం


**- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణ రంగం పాత్ర అత్యంత కీలకమని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విజయవాడ ఏ కన్వెన్షన్‌లో నిర్వహించిన అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ – 2025లో మంత్రి పాల్గొన్నారు. గత 11 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ ఫెస్టివల్ నిర్విఘ్నంగా నిర్వహించడం అభినందనీయం. గత ఐదేళ్లు ప్రభు త్వ నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో నిర్మాణ రంగం అనేక సవా ళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒకప్పుడు మన రాష్ట్రంలో ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో ఐదెకరాలు కొనే పరిస్థితి ఉండేదని, గత ప్రభుత్వ నిర్ణయాలతో పరిస్థితి తారుమారైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిర్మాణ రంగానికి అధిక ప్రాధాన్యం కల్పించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చాం. అదే సమయంలో మైనింగ్ పాలసీలో మార్పులతో నిర్మాణ రంగాన్ని బలోపేతం చేశాం. రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి NAREDCO సహకరించాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే యజ్ఞంలో భాగస్వామిగా నిలవాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు.



## 'నాగరిక్ దేవో భవ!'

- ప్రధాని 'స్వదేశీ' నినాదానికి సంపూర్ణ మద్దతు
- స్వదేశీ వస్తువులనే కొందాం... ఆత్మనిర్భర్ భారత్ సాధిద్దాం
- జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు మేలు: సీఎం చంద్రబాబు
- ప్రధాని నరేంద్ర మోదీకి ఎక్స్ వేదికగా అభినందనలు



అమరావతి (చైతన్య రథం): నెక్ట్స్ జెన్ జీఎస్టీ సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఉత్తేజపూరిత ప్రసంగం చేశారంటూ చంద్రబాబు అన్నారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తెచ్చిన సంస్కరణలతో జీఎస్టీ బచత్ ఉత్సవ్ వేడుకలు ప్రారంభించడం సంతోషించదగిన పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు. జీఎస్టీ పన్ను శ్లాబులను 5, 18 శాతానికి మాత్రమే పరిమితం చేయడంతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని సీఎం ఎక్స్‌లో అభిప్రాయపడ్డారు. 99 శాతం నిత్యావసర వస్తువులు 5శాతం పరిధిలోకి వస్తాయని.. దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు, మహిళలు, యువతకు సంస్కరణలవల్ల లబ్ది చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. పన్ను విధానాన్ని సరళతరం చేయడంతో ఖర్చులు తగ్గుతాయని... అలాగే వ్యాపారాలు పెరగడంతో పాటు.. పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలను రూపకల్పన చేశారన్నారు.

ప్రధాన మంత్రి చెప్పిన 'నాగరిక్ దేవో భవ!' అనే మంత్రం దేశ ప్రజలకు అందించే ఓ బహుమతని సీఎం అభివర్ణించారు. గర్వ్ సే కహెూ, యే స్వదేశీ హై అంటూ ప్రధాని ఇచ్చిన నినాదం జాతీయ భావాలను అందరిలోనూ పెంపొందించేలా ఉందన్నారు. ఈ నినాదం జాతీయ ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు. వృద్ధిలో సమాన భాగస్వాములుగా ఉండాలని, స్థానిక ఉత్పత్తులను పెంచాలని ప్రధాని రాష్ట్రాలకు చేసిన పిలుపు సహకార సమాఖ్య వాదానికి ఒక బలమైన సందేశంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ స్ఫూర్తితో పని చేయాలన్న ప్రధాని మోదీ సూచనలకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. ప్రధాని మోదీ సూచనలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధనకు అంకితమవుతానని సీఎం స్పష్టం చేశారు. సాహసోపేతమైన నిర్ణయంతో జీఎస్టీ సంస్కరణలు తెచ్చినందుకు రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

జీఎస్టీ సంస్కరణలతో దసరా పండుగను రెండింతలు ఉత్సాహంతో ప్రజలు జరుపుకుంటారన్నారు. తక్కువ ధరలు, సరళతరమైన పన్నులతో ప్రజలు నేరుగా లబ్దిపొందనున్నట్టు సీఎం వెల్లడించారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని చంద్రబాబు సూచించారు. ఆత్మ నిర్భరత, జాతీయతాభావం పెంచేలా ప్రతి ఒక్కరి అడుగులు వేయాలని ముఖ్యమంత్రి తన 'ఎక్స్' పోస్టులో కోరారు.

చైతన్యరథం

# స్వర్ణ నారావారిపల్లికి స్కోచ్ గోల్డెన్ అవార్డు



- ప్రతి ఇంటికీ సోలార్ రూఫ్‌టాప్‌తో రికార్డు
- ప్రజలు, అధికారులకు సీఎం అభినందనలు

అమరావతి (చైతన్య రథం): స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డెన్ అవార్డు సాధించింది. ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకున్న గ్రామంగా అవార్డు దక్కించుకుంది. కేవలం 45 రోజుల వ్యవధిలోనే మొత్తం 1600 ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు నింపారు. కర్బన ఉద్గారాల తగ్గింపులో భాగంగా హరిత స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రారంభించిన ప్రాజెక్టులో ఉచితంగా ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం 3396 కిలోవాట్ల సామర్ధ్యంతో ఏడాదికి 4.89 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి కానుంది. రూ.3.39 కోట్ల రూపాయల విద్యుత్ సోలార్ రూఫ్‌టాప్ ద్వారా ఉత్పత్తి కానుంది. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ద్వారా సౌరశక్తి ప్యానెళ్లను ప్రతీ ఇంటిపైనా ఉచితంగా ఏర్పాటు చేశాయి. అన్ని ఇళ్లకూ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసి మొత్తం గ్రీన్ ఎనర్జీని వినియోగిస్తున్న తొలి గ్రామంగా ప్రతిష్ఠాత్మక సంస్థ స్కోచ్ గోల్డెన్ అవార్డును ప్రకటించింది. తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్రనాయుడు అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా గ్రామానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో సహకరించిన ప్రజలు, అధికారులకు అభినందనలు ప్రకటించారు.

# ఆర్డీటీ సేవలు కొనసాగుతాయి

- కేంద్రంతో మాట్లాడుతున్నాం
- సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి
- పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆర్డీటీ
- మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్
- ఆర్డీటీ నిర్వాహకుడితో భేటీలో మంత్రి లోకేష్ భరోసా



అమరావతి (చైతన్యరథం): పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) సేవలు నిరంతరాయంగా కొనసాగేలా చూస్తామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఆర్డీటీ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ ఆదివారం మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు. ఆర్డీటీ సేవలకు కలిగిన అంతరాయం, తదనంతర పరిణామాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆర్డీటీ అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదు.. లక్షలాది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశా కిరణం అన్నారు. ఆర్డీటీ వంటి మానవతా సంస్థకు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చాయి. వాటిని శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించామని, ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామన్నారు. తెలుగు ప్రజలతో ఆత్మీయ, మానవతా సేవా బంధం పెనవేసుకున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. తెలుగు ప్రజల పట్ల, తెలుగు భాష పట్ల ఎనలేని ప్రేమ చూపించే మాంఛో ఫెర్రర్ అంటే తనకు ఎంతో అభిమానం అని లోకేష్ తెలిపారు. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, విద్య, వైద్య, ఉపాధి, ఆర్థిక రంగాల ద్వారా ప్రజలకు ఆర్డీటీ అందించిన అన్ని సేవలూ యథాతథంగా త్వరలోనే కొనసాగించేందుకు పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.


# టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం

- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- టి.ఎన్.పాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మర్లపాడులో ఎన్టీఆర్, దామచర్ల విగ్రహావిష్కరణ



కొండపి(చైతన్యరథం): తెలుగుదేశంతోనే తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఆదివారం టంగు టూరు మండలం తూర్పునాయుడుపాలెంలో పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ ఇన్ చార్జ్‌లు, కూటమి నేతలు పాల్గొన్నారు. ముందుగా నాయుడు పాలెం గ్రామ ప్రవేశ మార్గంలో ఉన్న అంబేద్కర్, ఎన్టీఆర్, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు వీరు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. రూ.2 కోట్లతో చేపట్టే ఎస్సీ కాలనీలోని అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడ శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. తదుపరి గ్రామంలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం టంగుటూరు మండలం మర్లపాడులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ స్వాతంత్రం కల్పించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉమ్మడి రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు. రూ.2కే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు పేదలకు అందించిన ఘనత ఎన్టీఆర్‌దే. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ రాణించారు. తెలుగుదేశంతోనే తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమం. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు ఈ ప్రాంత రైతులు, ప్రజల అభివృద్ధికి పాటుపడ్డారు. నీతి, నిజాయితీలకు నిలువెత్తు నిదర్శనం దామచర్ల ఆంజనేయులు. ఈ ప్రాంతంలో ఆయన చేసిన అభివృద్ధి నేటికి మన కళ్ల ముందు కనిపిస్తూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. ఎన్ని ఇబ్బందు లున్నా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.

## మహాకవి గురజాడకు సీఎం నివాళి



అమరావతి (చైతన్య రథం): మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "తెలుగు సాహిత్యంలో వినూత్న దిశను ఆవిష్కరించి, సమాజంలో కొత్త చైతన్యం నింపిన మహాకవి గురజాడ అప్పారావు ఆదర్శప్రాయుడు. జాతీయోద్యమానికి, మహిళా అభ్యున్నతికి తన కలాన్ని అంకితం చేసిన మహానుభావుని జయంతి సందర్భంగా ఆయన సాహితీసేవను స్మరించుకుందాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రజాచైతన్యమే లక్ష్యంగా రచనలు

- మహాకవి గురజాడకు మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్యరథం): నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళు లర్పించారు. ప్రజాచైతన్యం కోసం అద్భుత రచనలు చేసి ఆధునిక తెలుగు సాహిత్యానికి సరికొత్త రూపం ఇచ్చిన మహాకవి గురజాడ అని మంత్రి లోకేష్ కొనియాడారు. ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు.

## దాదాసాహెబ్ ఫాల్కే.. మీకు సముచిత గుర్తింపు

- మోహన్‌లాల్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్య రథం): మలయాళ అగ్రకథానాయకుడు మోహన్‌లాల్‌కు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. భారతదేశ అత్యున్నత సినీ పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. "ఈ సముచిత గుర్తింపునకు నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా మీరు అర్హులు. సినీ పరిశ్రమకు మీరు చేసిన అత్యుత్తమ కృషికి దేశం అందిస్తోన్న గౌరవమిది. మీరు భారతీయ సినిమాను సుసంపన్నం చేసి తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు" అంటూ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

## జీఎస్టీ 2.0... ఆర్థికవ్యవస్థలో నవశకం

- మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో జీఎస్టీ 2.0 దేశ ఆర్థిక వ్యవస్థలో సరికొత్త శకానికి నాంది పలుకుతోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్న సందర్భంగా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ స్పందించారు. మోదీ తెచ్చిన జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక ప్రగతికి ఇంధనంలా పనిచేస్తాయన్నారు. నిత్యావసర వస్తువులు మరింత చౌకగా ప్రతి ఇంటికీ చేరతాయి. ఈ సంస్కరణలు.. మహిళలు, వినియోగదారులతో పాటు, వ్యాపారాలకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఒకప్పుటి పన్నుల సాలెగూడు.. నేడు పొదుపు ఉత్సవంగా రూపాంతరం చెందిందన్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి నిజమైన జీఎస్టీ పొదుపు పండుగ వచ్చిందన్నారు. జీఎస్టీ సంస్కరణలు పెట్టుబడులకు ఊతం ఇస్తాయి. పన్నుల భారం తగ్గించి స్థానిక ఉత్పత్తులకు బలం చేకూరుతుంది. భారతదేశ వృద్ధి పురోగతికి చోదకశక్తిగా పనిచేస్తాయి. స్వదేశీ తయారీ నినాదాన్ని అందరం సగర్వంగా స్వీకరిద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఎక్సైజ్ ప్రక్షాళనలో నిశాంత్ పాత్ర అభినందనీయం

- మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసలు
- బదిలీ సందర్భంగా అభినందన సభ



విజయవాడ (చైతన్యరథం): ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనలో నిశాంత్ కుమార్ పాత్ర ఎనలేనిదని గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళుతున్న నేపథ్యంలో విజయవాడ ఏ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి పాల్గొన్నారు. గత ఐదేళ్లు సెబ్ పేరుతో ఎక్సైజ్ వ్యవస్థను అధ్వానంగా తయారు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. అలాంటి విప్లవాత్మక నిర్ణయ సమయంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్గా నిశాంత్‌కుమార్ తీసుకున్న చొరవ అభినందనీయం అన్నారు. ఆయన పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చారు. ముఖేష్‌కుమార్ మీనా, నిశాంత్‌కుమార్, రాహుల్ దేవ్ శర్మ ఒక టీంగా ఏర్పడి ఎక్సైజ్ శాఖలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. ఎక్సైజ్ ఉద్యోగుల బదిలీల సమయంలో చిన్న మచ్చ కూడా లేకుండా పూర్తి చేశారు. గతంలో మన్యం జిల్లా కలెక్టర్గా ప్రధానమంత్రి నుంచి అవార్డు అందుకున్న ఘనత నిశాంత్ కుమార్‌దే. ఇప్పుడు ఆయన వెళుతున్న అన్నమయ్య జిల్లాలో కూడా తన పనితీరుతో సవాళ్లను అధిగమించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.

## ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి

- ఇస్తేనే వస్తామనడం హాస్యాస్పదం
- జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం నాశనం
- ఒక్కసారి ఓటేస్తేనే 20 ఏళ్లు వెనక్కి వెళ్లింది
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

కొండపి(చైతన్యరథం): జగన్‌రెడ్డికి ఒక్కసారి ఓటేస్తే రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లింది.. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి.. ఇస్తేనే వస్తామనడం హాస్యాస్పదమని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజక వర్గం తుర్పునాయుడుపాలెం,మర్లపాడులో సహచర మంత్రులు డోలా బాలవీరాంజనే యస్వామి, హోంమంత్రి అనితతో కలిసి పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అధికార గర్వంతో నాడు వైసీపీ నాయకులు చేసిన పనులకు గత ఎన్నికల్లో ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని చెప్పడం హాస్యాస్పదమని తెలిపారు. నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు 151 మంది ఉన్నా సరే..వారికి ధీటుగా 18 మందే ఉన్న మేము ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ని పార్టీలు వచ్చినా టీడీపీ చెక్కుచెదరకుండా నిలవడానికి కార్యకర్తల బలమే కారణమన్నారు.



**ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ప్రభుత్వ లక్ష్యం**

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల మీద ఎలాంటి భారం పడకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించే దుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రూ.4.5 కోట్ల వ్యయంతో తూర్పునాయుడు పాలెంలో నిర్మించిన 33/11 కే.వీ. విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, పరిటాల విగ్రహాలను ఆవిష్కరించారు. రూ.2 కోట్లతో నిర్మించనున్న ఎస్సీ కాలనీ లోని అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకు స్థాపన చేశారు. రూ.50 లక్షల వ్యయంతో ఇటీవల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ఇతర ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరాకమణి దొంగకు అండగా వైసీపీ గజదొంగలు

- వారి గుట్టు రట్టయింది..కోట్లు దోచేశారు
- నిందితుడితో రాజీకి ఎలా అనుమతిస్తారు
- అప్పటి చైర్మన్లు భూమన, వైవీ జవాబు చెప్పాలి
- ఈవో వారితో కుమ్మక్కై దేవుడినే మోసగించారు
- మళ్లీ విచారణ జరపాలని కోర్టు పేర్కొంది
- ఎవరికి ఎంతెంత పంపకాలు జరిగాయో తేలాలి?
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): పరకామణి దొంగకు అండగా వైసీపీ గజదొంగలు..టీటీడీలో వందల కోట్లు దోచేసి తిరుమలను భ్రష్టు పట్టించారని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమా ర్ ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివా రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవిత్రమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వందల కోట్లు వైసీపీ నాయకులు స్వాహా చేసిన విషయాన్ని ఇటీవల కోర్టు కూడా పేర్కొంది. దీనిపై రాష్ట్రంలో విజిలెన్స్ విచారణ కూడా జరుగుతోంది.

టీటీడీ సొమ్ము కాజేసిన దానిపై హైకోర్టు కూడా మొట్టికాయలేసింది. క్లోజ్ అయి న ఆ కేసును మళ్లీ ప్రారంభించాల్సిందిగా కోర్టు కోరింది. ఎంతో భక్తితో వేసే కానుకల డబ్బులు, డాలర్లు, బంగారం ఇతరత్రా వాటిని దొంగతనంగా గత 15 ఏళ్లుగా దోచుకుంటూ వస్తున్నట్లు బయటపడింది. ఈ కానుకలు కౌంటింగ్‌లో కూర్చునే ఓ వ్యక్తి అప్పనంగా దోచేశాడు. ఆయనను పట్టుకుని శిక్ష వేయడం పోయి వైసీపీ నాయకులు వెనకేసుకొస్తున్నారు. వందల కోట్లల్లో టీటీడీ డబ్బు దోచేశారు. పెద్ద జియంగార్ మఠం నుంచి ఒక గుమస్తా పారకామణిలో పాల్గొని దొంగతనానికి పాల్పడ్డాడు. ఇతని పేరు రవికుమార్. కోట్ల రూపాయల విలువైన స్థలాలు, ఖరీదైన ఇళ్లు, చెన్నై మొదలుకుని విజయవాడ, తిరుపతిలలో రవికుమార్ కొన్నా డు. అలాంటి వ్యక్తిని ఏం చేసినా పాపం లేదు.. జైల్లో పెట్టి శిక్షిం చాలి. కానీ అప్పటి వైసీపీకి చెందిన ఇద్దరు చైర్మన్లు, బోర్డు సభ్యులు, ఈవో ధర్మారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఆయ నకు అండగా నిలిచారు. వీరంతా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దోచేశారు. ఈ విషయంపై హైకోర్టు మొట్టికాయలు వేసింది. విచా రణ జరుగుతోంది. రవికుమార్ ఒకసారి కొన్ని వందల డాలర్లు అతని కాళ్ల సందులో ఉంచుకుని వెళుతుండగా పట్టుబడ్డాడు. ఏప్రిల్ 29, 2023న అతనిని అరెస్టు చేశారు. అయితే అతని ఆస్తులన్నీ ఆలయానికి రాసిచ్చేసినట్లు దొంగ రికార్డులు సృష్టించారు. దీనికి బోర్డు కూడా అనుమతించిందని అబద్ధాలు చెప్పారు. నాలుగు నెలల 23 రోజుల తర్వాత అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూ రిటీ ఆఫీసర్ సతీష్‌కుమార్ లోక్ అదాలత్‌లో నిందితుడిని కలిసి రాజీ పడ్డట్టు కథ అల్లారు. జడ్జి కేసు కొట్టేసినట్లు వారికి వారే సృష్టించుకున్నారు. నాలుగున్నర నెలల్లోనే నిందితుడు దొరకడం, దేవస్థానానికి అప్పగించడం, అతని ఆస్తులు రాసిచ్చేసినట్లు వదిలే యడం జరిగిపోయింది. ఈ వ్యవహారంలో అప్పటి బోర్డు సభ్యులు, వైకాపా ఈవో ధర్మారెడ్డి, చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు సమగ్ర వివరణ ఇవ్వాలి. విలేజ్ విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ ప్రశ్నలకు వైకాపా సమాధానాలు చెప్పాలి..లేదంటే కోర్టుకైనా తెలియజేయాలని కోరారు.

**ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాలి**

టీటీడీనే ఫిర్యాదు చేసి ఆ తర్వాత ఎఫ్ఐఆర్ ఫైల్ కాబడిన దొంగకు సంబంధించిన ఆస్తులను, చార్జ్‌షీట్ ఫైల్ అయ్యే లోపలే తనకు దాఖలు పరచుకునే అధికారం టీటీడీకి ఉందా? అంత త్వరగా అంటే అరెస్ట్ కాబడిన 20 రోజులకే టీటీడీ బోర్డు, అతని ఆస్తులని ఎందుకు రాయించుకుంది? అలా రాయించుకొనే అధి కారం టీటీడీకి ఎవరిచ్చారు? అదంతా దొంగ సొమ్ముతో కొన్న ఆస్తులని మీరే చెప్పారు..మరి చట్ట ప్రకారం అతని దగ్గర నుంచి స్వాధీనం చేసుకునేందుకు కేసు నడిపించాలి కదా? చట్టంలో మీరెందుకు కల్పించుకున్నారు? వీటన్నింటికి సమాధానం చెప్పా లని డిమాండ్ చేశారు. అసలు ఒక దొంగ దొంగతనం చేస్తే టీటీడీ అతని ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకునే హక్కు లేదు.

20 రోజులలోనే ఇలా జరిగే అవకాశం అస్సలు లేదు. చట్టాలు వైసీపీ నాయకుల చెప్పుచేతుల్లోకి తీసుకోవడం జరిగింది. టీటీడీకి ఆ ఆస్తులు ఎలా రిజిస్ట్రేషన్ చేశారు? వందల కోట్ల రూపాయల మార్కెట్ విలువ కలిగిన ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే అనేక కోట్ల స్టాంపు డ్యూటీ పడుతుంది.. దీన్ని ఎవరు కట్టారో చెప్పాలి. అప్పటి పాలకమండలి సభ్యుడు చెన్నైలో ఉంటున్న వ్యక్తి రిజిస్ట్రేషన్ చార్జీ కట్టిన మాట వాస్తవం కాదా? అతని చేత ఎందుకు కట్టిం చారో సమాధానం చెప్పాలి? విచారించి భూమనపై చర్యలు తీసు కోవాలి. ఆయన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తన తల నరుక్కుం టానని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. కోర్టు ముందర ఇలా చెప్పగలరా? వీరికి దేవుడంటే భయమే లేదు. ఉంటే ఇలా చేయరు. అప్పుడు ఈవోగా ఉన్న ధర్మారెడ్డి గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్నారా? ఈ ధర్మారెడ్డి ఢిల్లీ నుంచి వచ్చింది ఇందుకేనా? ఇదంతా చేయడానికి ఎలా ఒప్పుకున్నారు? ఎలా సంతకం పెట్టా రు. ఒకవేళ సంతకం పెట్టలేదంటే సంతకం పెట్టలేదని చెప్ప గలరా? అని ప్రశ్నించారు.

**రాజీకి ఎలా అనుమతిస్తారు?**

ఏవీఎస్ఓ, రవికుమార్ కలిసి రాజీపడి లోక్ అదాలత్‌లో రాజీ అయ్యారు. అప్పటి జిల్లా జడ్జి కేసు కొట్టేశారు. కానీ ఏవీఎస్ఓ వ్యక్తిగత హోదాలో లేదా ఏవీఎస్ఓ హోదాలో ఎలా ముద్దా యి తో రాజీ పడతాడు? అలా రాజీ పడడానికి అవకాశం లేదు. రాజీపడటానికి టీటీడీ బోర్డు అనుమతి ఇస్తూ రెజల్యూషన్ పాస్ చేసిందా? దానికి చైర్మన్, ఈవో, సభ్యులు ఒప్పుకున్నారా? రాజీ పడటానికి ఏవీఎస్ఓ ఎవరు? వీటన్నింటికి సమాధానం చెప్పాలి. మొదటి అరెస్ట్ జరిగింది చైర్మన్ సుబ్బారెడ్డి హయాంలో.. ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పు. కాబట్టి సుబ్బారెడ్డి మీద చర్యలు తీసుకోవాలి. నేరస్థుడిని రక్షించడమేకాకుండా దేవుడిని మోసం చేశారు. ఎవరికి ఎంతెంత పంపకాలు జరిగాయో తేలాలి? చట్టాని కి మేం అతీతులమన్నట్లుగా వ్యవహరించారు. దేవుడి డబ్బుకు ట్రస్టీగా ఉండాల్సిన ఇద్దరు చైర్మన్లు, ఈవో నేరస్థులతో కుమ్మక్కై దేవుడినే మోసం చేశారు. ప్రభుత్వం తరపున రెగ్యులర్ అథారిటీగా ఉండాల్సిన ఈవో దగ్గరుండి కథ నడిపించారు.

గతంలో టీటీడీలోని రెండవ, మూడవ సత్రాలు కూడా కూల్చి పాపం మూటగట్టుకున్నారు. వచ్చిన మూడు నెలలలోనే 1700 కోట్లు అవినీతికి పాల్పడ్డారు. వీటన్నింటికి లెక్కలు ఉన్నాయి. అవన్నీ బయటకు వస్తాయి. దేవుడి సొమ్మును దోచేసిన వ్యక్తితో బేర సారాలు చేసిన వారిని దేవుడు క్షమించడని తెలిపారు.

# ఒక దేశం.. ఒకే ఎన్నిక విప్లవాత్మకం

**- రాజకీయ స్థిరత్వానికి అవకాశం**
**- వ్యయం తగ్గి సమగ్రాభివృద్ధికి దోహదం**
**- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**




రాజమండ్రి(చైతన్యరథం): ఒక దేశం-ఒకే ఎన్నిక విప్లవాత్మక సంస్కరణ అని, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు తమ సమర్థ వంతమైన ఎన్నికల విధానానికి నాంది పలికేందుకు అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జైలు రోడ్డులోని మంజీరా హెూటల్ నందు ఆదివారం నిర్వహించిన 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశం మొత్తం మీద ఒకేసారి ఎన్నికలు జరిగితే కేంద్ర, రాష్ట్రాలకు ఎన్నికల వ్యయం తగ్గి, రాజకీయ స్థిరత్వానికి అవకాశం ఉంటుందన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎన్నికల్లో సంస్కరణలు తీసుకురావడానికి వేదిక అవుతుందన్నారు. జమిలీ ఎన్నికలు సహృద్భావ వాతావ రణంలో జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాజకీయ చిత్తశుద్ధితో పాటు ప్రజలను జాగృతం చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఒత్తిడి ఉంటుందన్న విషయాన్ని ప్రస్తావించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన అవస రముందని తద్వారా సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని ఉద్ఘా టించారు. ఈ నేపథ్యంలో సంస్కరణలు ఆహ్వానించాలని, ప్రజల ను జాగృతం చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల జాతీయ, ప్రాంతీయ పార్టీల మనుగడకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్న హామీని, నమ్మకాన్ని ఇవ్వగలగాలన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయంగా వెల్లడించారు. పవన్‌కళ్యాణ్ చెన్నైలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంలో జమిలీ ఎన్నికల వల్ల ఉపయోగం ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని దానికి కట్టుబడి ఉన్నామన్నారు. కేంద్రంలో ఎన్నికలు జరిగినప్పుడే ఏపీలో కూడా ఎన్నికలు జరుగుతుండటం వల్ల ఇక్కడి ప్రజలకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విషయంలో పెద్ద తేడా ఏమీ కనిపిం చదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొద్దిగా మార్పు కనిపించే అవకాశం ఉందన్నారు. 2004 నుంచి 2024 వరకు రాష్ట్రంలో జమిలీ ఎన్నికలనే చూస్తున్నామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతా ల్లో ప్రజల ఆలోచన సరళి పెరిగిన నేపథ్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది చర్చనీయాంశం అయిందన్నారు. తద్వారా సత్ఫలి తాలు ఉన్నాయన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రాతినిధ్యం పెరగడంతో ఈ విధానం ద్వారా వాటిని చిన్నచూపు చూస్తారన్న భావన పెరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటరు మనోగతం ఏ విధంగా ఉంటుందో విశ్లేషించారు. జమిలీ ఎన్నిక జరిగితే ప్రాం తీయ సమస్యలను పట్టించుకోరన్న భావన ప్రజల్లో నెలకొనే అవకాశం ఉందన్నారు. జమిలీ ఎన్నికలు సహృద్భావ వాతావర ణంలో జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ సంస్కరణ లతో పాటు కార్యనిర్వాహక సంస్కరణలు తీసుకురావాలన్నారు. సరైన సంస్కరణలు తీసుకురాకపోతే ఈ అంశం బూమరాంగ్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గు బాటి పురందేశ్వరి, న్యూఢిల్లీ ఎంపీ బాన్సూరి స్వరాజ్, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే అనమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాల పురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రోగ్రాం ఏపీ కన్వీనర్ సూర్యనారాయణరాజు, తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ స్వోత్కర్షలకు కాలంచెల్లింది బుగ్గన!

చీమకు కూడా అపకారం చేయని పరమ సాధుజీవి తానేనంటూ తోడేలు ఒకటి అమాయకపు ముఖం పెట్టిందట. ఆ చావు తెలివితేటల్లో దాన్ని మించిపోయి.. పోలవరంపై సిగ్గుమాలిన సొంత డబ్బా కొట్టుకుంటున్నారు బుగ్గన రాజేంద్ర రెడ్డి. 2019 మేని ఫెస్టోలో పోలవరం, పూల సుబ్బయ్య వెలిగొండ సహా అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని నమ్మబలికి.. జనాన్ని బులిపించి అధికారంలోకి వచ్చి పోలవరాన్ని, జలయజ్ఞాన్ని భగ్నంచేసి రైతు లోకానికి రాక్షసులైంది మీరు కాదా? పూతకుముందే పురుగుపట్టిన చందంగా పోలవరాన్ని పొట్టన పెట్టుకొన్న మీరు.. పోలవరం కోసం మళ్లీ పుట్టుకొచ్చిన అభినవ కాటన్‌లాగా జగన్నాటకాలు ఆడటం నిస్సిగ్గుతనం. పోలవరాన్ని నాశనం చేసిన పాపాన్ని కూటమి ప్రభుత్వానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందాలని జగన్ ముఠా దుష్ప్రచారం చేస్తోంది. మేకవన్నె పులివంటి మాటలకు అతికినట్టు సరిపోయే నయవంచకుడు బుగ్గన రాజేంద్రరెడ్డి. పోలవరాన్ని పాడుపెట్టిన పాపాన్ని దాచిపెట్టి.. నేడు తాము పోలవరాన్ని ఉద్ధరించినట్టు బాకాలూదుకోవడం సిగ్గుచేటు. పోలవరంపైనా, ఆనాటి జలయజ్ఞంపైనా నక్క వినయం, కొంగ జపాలతో జనాన్ని మళ్లీ మళ్లీ బులిపించలేమన్న విషయం బుగ్గన తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌కి బహుళ ప్రయోజనాలు చేకూర్చే పోలవరం భవిష్యత్‌ను అన్నివిధాలా అనిచ్చితిలోకి నెట్టి రైతాంగం ఉసురు పోసుకున్న చరిత్ర మీ జగన్‌రెడ్డిదే! ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రాణప్రదమైన బహుళార్ధసాధక ప్రాజెక్టును బలిగొన్న జగన్‌రెడ్డి పాపాన్ని చరిత్ర క్షమించదు. మొండి గురువు, బండ శిష్యులు మాదిరిగా బుగ్గన తమ తప్పులను యథారీతిన కూటమి మెడకు చుట్టాలని చూస్తున్నారు.

కన్నులు పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని గాఢాంధకారంలో చిక్కుకున్న బుగ్గనకు ఏ అబద్ధం అన్నా రక్షించలేకపోతుందా? అన్న ఆశతో అబద్ధాలతో జనాన్ని బురిడీకొట్టించి రాజకీయం జుర్రుకోవాలని చూశారు బుగ్గన. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నాశనం చేశారని, మూసేసిన పోలవరం ఫైల్‌ను జగన్ ఓపెన్ చేయించారని, చంద్రబాబు రూ.20 వేలకోట్లకు ఒప్పుకొంటే తాము రూ.47వేల కోట్లకు ఒప్పించామని, పోలవరంపై కేంద్రాన్ని కనీసం అడిగే పరిస్థితిలో కూటమి లేదని పచ్చి అబద్ధాలకు తెగబడ్డాడు బుగ్గన. నేడు పోలవరం నాశనంకావడానికి జగన్ స్వార్ధ రాజకీయం కారణం కాదా బుగ్గనా? మీ బాధను జనం బాధగా చిత్రించేందుకు ప్రభుత్వంపై విషం కక్కుతారా? పోలవరం నాశనంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తులు పోలవరంపై మొసలి కన్నీరు కార్చడం చూసి జనం నవ్వుతున్నారు. పోలవరాన్ని పాడుపెట్టి రైతుల నెత్తిన శఠగోపం పెట్టిన మిమ్మల్ని రైతులు ఆదరిస్తారు అనుకుంటున్నారా? నేడు పోలవరాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్‌నాటికి పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువదలని విక్రమార్కుడిగా వ్యవహరిస్తుండటంతో.. జగన్ ముఠా కంటిమీద కునుకులేకుండా బాధపడుతోంది. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 84శాతం పూర్తికావడంతో వారికి దిక్కు తోచడంలేదు. అందుకే పోలవరం నిర్మాణంలో తమ పాత్రకూడా ఉందని చెప్పి ప్రజల్ని మభ్యపెట్టడానికి పోలవరంపై బరితెగించి అబద్ధాలకు తెగబడుతున్నారు బుద్ధిలేకుండా. జలయజ్ఞంలో భాగంగా వైఎస్ 83 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని, ఆయన హయాంలో 32 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లిచ్చారని, హంద్రీ-నీవా సింహభాగం పనులు వైఎస్ పూర్తి చేశారని, జలయజ్ఞంలో మిగిలిన పనులు జగన్ పరుగులు పెట్టించారని బుగ్గన మతిలేని అబద్ధాలు చిలక పలుకుల్లా పలుకుతున్నారు.

ప్రజాధనం దోపిడీ కోసం జలయజ్ఞం తలపెట్టారు. రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి 50 వేల ఎకరాలకూ నీరివ్వలేకపోయారు. వేలకోట్లు ప్రజాధనం దోచుకుతిన్న అపర అవినీతిపరులుగా ప్రజలు మీకిచ్చిన బిరుదు విషయం గుర్తుంచుకోవాలి. వైఎస్ హయాంలో కాలువల్లో నీళ్లు పారకుండా కాసులుపారిన విషయం బుగ్గన మర్చిపోయారా? పోలవరం అనుమతులన్నీ వైఎస్ తెచ్చినట్టు బుగ్గన డప్పు కొట్టారు. పోలవరం విషయంలో నియంతలు పాలించినా అంత కర్కశంగా వ్యవహరించి ఉండేవారు కాదు. జగన్‌రెడ్డి పోలవరంపై కర్కశంగా వ్యవహరించిన విషయాన్ని ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. రాజ్యసభలో 2014 ఫిబ్రవరి 20న ప్రధాని మన్మోహన్‌సింగ్ హామీ మేరకు... కేంద్ర హోంశాఖ మార్చి1న కేబినెట్‌కు 7ముంపు మండలాల బదలాయింపునకు వీలుగా సెక్షన్-3 సవరణ చేస్తూ ఆర్డినెన్సు జారీ చేసేందుకు సిఫార్సు చేసింది. కానీ మార్చి2న ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆధ్వర్యంలో సమావేశమైన కేంద్ర కేబినెట్ హెూమ్‌శాఖ విజ్ఞప్తిని తిరస్కరించింది? అపాయింటెడ్ డే 2014 జూన్2వ తేదీలోపల 7 మండలాలను ఏపీలో ఆర్డినెన్సు ద్వారా విలీనం చేసే అవకాశముంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, అటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పడి ప్రత్యేక రాష్ట్రంగా అమలులోకి వస్తే తెలంగాణ రాష్ట్రం అనుమతి లేకుండా ముంపు మండలాలను ఏపీకి బదలాయించడానికి అవకాశం ఉండేది కాదు. ఇటువంటి రాజ్యాంగపరమైన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దూరదృష్టితో వ్యవహరించి పోలవరం నిర్మాణానికి అడ్డంకులు తొలగించింది చంద్రబాబునాయుడు. ఆరోజు పట్టుబట్టి ముంపు మండలాలను ఏపీలో కలపకపోతే ఈ రోజు పోలవరం నిర్మాణం పరిస్థితి ఏమిటి బుగ్గన? వాస్తవాలు ఇలావుంటే నిజాలకు నిలువు పాతరేసి అబద్ధాలకు తెగబడటం ఏమిటి? నేడు పోలవరాన్ని వైఎస్, తనయుడు జగన్‌రెడ్డి ఉద్ధరించినట్టు బుగ్గన బుద్ధిలేని మాటలు మాట్లాడుతూ.. చంద్రబాబుపై ఆరోపణలు చేయడానికి సిగ్గనిపించడం లేదా? తన అవినీతి కేసులు కోసం ఢిల్లీచుట్టూ తిరుగుతూ పోలవరం కోసం జగన్ అనేకసార్లు ఢిల్లీ వెళ్లారని బుగ్గనరెడ్డి చెప్పడం అతిపెద్ద జోక్. ఇంకా మీ అబద్ధాలకు ప్రజలు ప్రభావితులవుతారని అనుకోవడం బుగ్గన భ్రమే. పోలవరం, జలయజ్ఞం గురించి బుగ్గన మాట్లాడుతుంటే.. గురివిందలు సిగ్గుపడుతున్నాయి. రాష్ట్రాన్ని అవినీతిపరులకు స్వర్గధామంగా, కుట్రలు కుతంత్రాలకు నిలయంగా మార్చిన వైసీపీని ప్రజలు ఉపేక్షించరని బుగ్గన గుర్తెరగాలి. ఎత్తిపోయిన పార్టీని అబద్ధాలతో నిలబెడదామని చూస్తున్నాడు బుగ్గన. పోలవరాన్ని నాశనం చేసింది జగత్ జంత్రీలు, జగత్కిలాడీలేనని జగమంతా తెలుసు. పోలవరం పూర్తయితే తమకు పుట్టగతులుండవన్న భయం వైసీపీ ముఠాను వెంటాడుతుంది. పోలవరం పూర్తయితే ఆ క్రెడిట్ చంద్రబాబుకు దక్కుతుందన్న అక్కసుతో ఆయనపై అవాస్తవాలతో విషంగక్కుతున్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు.

పోలవరం పూర్తిచేసి నదులు అనుసంధానించి రాష్ట్రానికి కరువనేది లేకుండా చెయ్యాలని 45.72 మీటర్ల ఎత్తుతో 196.40 టీఎంసీ నీటిని నిల్వచేసేలా ప్రాజెక్టుకు డిజైన్ చేసింది గత తెలుగుదేశం ప్రభుత్వమే. 2019లో జగన్ సీఎం అయిన తరువా తనే పోలవరం ఎత్తు బ్యారేజీ స్థాయికి 41.15 మీటర్లకు కుదించి.. ఫేజ్-1, ఫేజ్-2 అని పేర్లు పెట్టారు. అసెంబ్లీలో అదే చెప్పారు. అదే చేశారు. కానీ 45.72 మీటర్ల కాంటూరులో 196.4 టీఎంసీ గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం మేరకు భూసేకరణ చేపడతామన్న హామీ మాత్రం ఇవ్వలేదు. ప్రధాని మోదీకి రాసిన లేఖలోనూ తొలిదశలో 41.15 మీటర్ల ఎత్తుకు అవసరమయ్యే రూ.12,567 కోట్లు విడుదల చేయాలని జగన్ కోరింది నిజం కాదా? ఈరోజు పోలవరంపై మొసలి కన్నీరు కారుస్తూ పెడబొబ్బలు పెట్టడమేమిటి? పోలవరం ఎత్తు తగ్గించమని కేసీఆర్ అడగ్గానే పోలవరం ఎత్తుతగ్గించి ఆంధ్రకు ఉరి బిగించాలని చూసిన జగన్ రెడ్డి ముఠా.. నేడు పోలవరంపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరాలకే విడ్డూరం!

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాల భద్రతను గాలికి వదిలేసిన పాపం గత ఐదేళ్ల పాలకుడిదే. ఆయన హయాంలో రికార్డుస్థాయిలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరిగింది. పులిచింతల, గుండ్లకమ్మలో గేట్లు ఊడిపోయాయి. ఇక పోలవరంలో జరిగిన దారుణాలకు లెక్కే లేదు. గైడ్ బండ్ కుంగిపోయింది. జగన్ ప్రభుత్వపు నిర్లక్ష్యానికి ఒకవైపు ప్రాజెక్టుల నిర్మాణం పడకేస్తే.. మరోవైపు ఉన్న ప్రాజెక్టులు, కాల్వలు గండ్లు పడ్డాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్లు తుప్పుపట్టాయని, మార్చాలని నివేదికలు పంపినా ప్రభుత్వం పట్టించుకోలేదు. 2021లో అన్నమయ్య జలాశయం మట్టికట్ట కొట్టుకుపోయి 44మంది అశువులు బాశారు. అన్నమయ్య ప్రాజెక్టులో గేటు సరిగా పని చేయట్లేదని ముందునుంచే అధికారులు చెప్పినా.. జగన్‌రెడ్డి ప్రభుత్వం నిధులివ్వలేదు. గేట్లు ఏర్పాటుకు కనీసం రూ.3కోట్లు కూడా ఇవ్వకపోవడంతో 2022 ఆగస్టు 31న రాత్రి గుండ్లకమ్మలో మూడో నెంబరు గేటు కొట్టుకుపోయింది. తర్వాత ఏడాది రెండో నంబరు గేటు కూడా కొట్టుకుపోయింది. తర్వాత పులిచింతల ప్రాజెక్టులో 16వ నంబరు గేటు 750 మీటర్ల దూరం కొట్టుకుపోయింది. టై ప్లాట్స్ పూర్తిగా తెగిపోయాయి. ఇక వైసీపీ హయాంలోనే శ్రీశైలం జలాశయం నిర్వహణను అస్తవ్యస్థం చేశారు. క్రస్టుగేట్ల పైనుంచి నీరు వరదలా ప్రవహించింది. దీంతో రేడియల్ గేట్లలో ఉండే ఇంజిస్ దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టును ఐదేళ్లుగా అనేకమంది నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు సందర్శించి ఎన్నో సిఫార్సులు చేసినా నిర్లక్ష్యం చేశారు. సంబంధిత అధికారులిచ్చిన నివేదికలను పట్టించుకోలేదు.

చివరకి పంటకాల్వలు బాగుచేయడానికి, ప్రాజెక్టుల నిర్వహణకు జగన్ నిధులివ్వలేదు. గేట్లు కొట్టుకుపోయినా, గండ్లుపడినా ఆయన పట్టించుకున్న పాపాన పోలేదు. అటువంటి ప్రబుద్ధులు ఏదో ఉద్ధరించినట్టు డప్పుకొట్టుకొంటూ వంచిస్తున్నారు. పోలవరంలో ప్రాజెక్టులో కీలకమైన స్పిల్ వేకు రక్షణగా రూ.81కోట్లతో నిర్మించిన గైడ్‌బండ్ కుంగిపోయింది. అటువంటి గైడ్‌బండ్ ఏడాదిలోనే కుంగిపోతే అదొక చిన్న సమస్యగా తేల్చారు. మారీచుడిని మించిన మాయావితనంతో జనాన్ని ఏమార్చారు. జగన్ హయాంలో చేపట్టిన నిర్మాణంలో నాణ్యత లేకపోవడం, డిజైన్లకు అనుగుణంగా, తగిన సమయంలో నిర్మాణం పూర్తి చేయకపోవడమే కారణమని నిపుణులు తేల్చారు. 2019 జూన్‌నాటికి పోలవరంలో ఎగువ కాఫర్‌డ్యాంలో కొంత గ్యాప్ పూర్తి కాలేదు. దానిని జగన్ హయాంలో సకాలంలో పూడ్చలేదు. దీంతో 2020 భారీ వరదలకు అక్కడ పెద్ద విధ్వంసమే జరిగింది. ప్రధాన డ్యాం నిర్మించాల్సినచోట నదీగర్భంలో పెద్దపెద్ద అగాథాలు ఏర్పడ్డాయి. పోలవరంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసమైంది. వైకాపా ప్రభుత్వం సకాలంలో ఎగువ కాఫర్‌డ్యాం ఖాళీలను సకాలంలో పూడ్చకపోవడమే ఇందుకు కారణమని హైదరాబాద్ ఐఐటి నిపుణుల బృందం స్పష్టం చేసింది. ఇప్పుడు రూ.990 కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన దుస్థితి ఏర్పడింది. కేంద్రం ఎన్నిసార్లు హెచ్చరించినా కాఫర్‌డ్యాంలలో సీపేజీ సమస్యను ఏపీ అధికారులు పట్టించుకోలేదు. సీపేజీ అంచనాలకు మించివస్తోందని, పరిష్కరించాలని మేం ముందే చెప్పినా వినలేదని కేంద్రంలో కీలకస్థానంలో ఉన్న అధికారి ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరంపై కుట్రతో వ్యవహరించిన జగన్‌రెడ్డి ముఠా.. ఇప్పుడు పోలవరంపై కపట ప్రేమ చూపిస్తోంది. మీరు అమాయక ముఖంపెట్టి పోలవరంపై గుండెలు బాదుకొంటూ కార్చే మొసలి కన్నీళ్లకు రాష్ట్ర ప్రజలు కరిగిపోవడం లేదని బుగ్గన గ్రహించాలి.

*- నీరుకొండ ప్రసాద్*

# ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెల్లడి**

పాతపట్నం, (చైతన్యరథం): పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలంలోని శుభాలయ గ్రామానికి చెందిన అర్జిత్ రోహిత్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయన తల్లి అర్జిత్ రాణి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు తన




దీన పరిస్థితిని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయిన 1,60,502/- రూపాయిల చెక్కును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి ఈ ఎన్డీఏ ప్రభుత్వం అండగా నిలుస్తునదని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారన్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.



శ్రీకాకుళం నియోజకవర్గం రూరల్ మండలం 12 పంచాయితీల నాయకులు కార్యకర్తలతో లీడర్ విత్ కేడర్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్

# కాలినడకన కలియ తిరిగిన ఎంపీ కలిశెట్టి

**గిరిజన గ్రామాల సందర్శన.. అడుగడుగునా పరామర్శలు, పథకాల అమలుపై ఆరా**



విజయనగరం, (చైతన్యరథం): "పల్లెనిద్ర" కార్యక్రమానికి గిరిజన గ్రామాలకు వచ్చిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉదయం 5 గంటల నుండి కాలినడకన బయలుదేరారు. రావివలస పంచాయతీలోని గిరిజన గ్రామాలను సందర్శిస్తూ ఎంపీ స్వయంగా వీధి వీధినా తిరుగుతూ ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అలాగే జీవన విధానం గురించి, వారి పండించే పంటల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారిని అడిగారు. అంతటా గ్రామ ప్రజలు ప్రభుత్వంపై సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు సకాలంలో పెన్షన్లు ఇవ్వటం గాని, సూపర్ సిక్స్ స్కీమ్స్ గాని, ముఖ్యంగా తల్లికి వందనం పథకం పట్ల, స్త్రీ శక్తి పథకం అమలు పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సందర్శనలో భాగంగా ఎనబరువు గ్రామంలో కే నర్సమ్మ అనే ఆమె ఆంధ్ర యూనివర్సిటీలో ఎమ్మే బీఈడీ చదువుకున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఆమెను ప్రోత్సహించి ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.



గిరిజన గ్రామాల్లో ఎంపీ కలిశెట్టి పల్లె నిద్ర కార్యాచరణ దృశ్యాలు

# రైతు బాంధవుడు చంద్రబాబు.. రైతు విద్రోహి జగన్‌రెడ్డి

**ఉల్లి రైతుకు హెక్టారుకు రూ.50 వేలు సాయం ప్రకటనతో జనం జేజేలు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ వెల్లడి**



అమరావతి, (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం కోసమే ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టార్కు 50 వేలు ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల ఉల్లి రైతులు ఆనందంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని ఆయన కొనియాడారు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రికార్డు మద్దతు ప్రకటించిన చంద్రన్న కు రైతులు జేజేలు పలుకుతున్నారన్నారని ఆయన తెలిపారు జగన్ పాలనలో ఉల్లి ధర రు.2 లకు పడిపోయినా ఈ స్థాయిలో మద్దతుఇవ్వలేదని ఆయన విమర్శించారు రైతు బాంధవుడు చంద్రన్న.. రైతు ద్రోహి జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ 50,వేలు ఆర్థిక సాయం ప్రకటించిన చంద్రన్న ప్రభుత్వం అని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక రికార్ సాయంగా ఉందని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకూడదని సినిమా చంద్రన్న స్పష్టం చేశారని ఆయన తెలిపారు కర్నూలు ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని. ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు రాయలసీమలోలబ్దిపొందనున్నారని ఆయన తెలిపారు. ఉల్లి రైతుల పట్ల జగన్రెడ్డి నిర్లక్ష్యం చేయడం ద్వారా ఎన్నో వ్యవహరించారని జగన్ రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకురూ.2-రూ.4 వరకూ పడిపోయి రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఎన్నో వచ్చాయని ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికాడేగాని రైతులను ఆదుకోవడంలో జగన్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందాడని వీసమంతా కూడా చెయ్యలేకమడం తిప్పాడని ఆయన విమర్శించారు. కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరివాడని ఆయన విమర్శించారు జగన్ రెడ్డి. 2019 నుంచి 2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయిని ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం వరకు పడిపోయాయని. ఉల్లి రైతుకు కన్నీళ్లే మిగిలాయని. అంతేకాక 2019 అక్టోబర్ 19న డోన్ మండలం గోసానిపల్లె గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే ఉల్లి రైతు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆయన గుర్తు చేశారు ఆత్మకు చర్చించుకున్న ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదని ఆయన విమర్శించారు 2019- 2024 మధ్య జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే మూడో స్థానంలో ఉందని ఆయన విమర్శించారు వివిధ పంటలకు మద్దతు ధర ఇచ్చిన కూటమి ప్రభుత్వం.... ఎన్నికల ముందు ఏడాదికి 20 వేల పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలు 7 వేల జమ చేశామని ఇందులో 37 కోట్లు ఖర్చు చేసింది అని ఆయన తెలిపారు మామిడి పంటకు కిలోకు నాలుగు రూపాయలు చొప్పున 260 రాష్ట్ర ప్రభుత్వం కోట్లు జమ చేశామని ఆయన తెలిపారు ఉగాది ప్రభుత్వం 28 కేజీల కొనుగోలు చేసిందని అందుకు 273 కోట్లు ఖర్చు చేసేదని ఆయన తెలిపారు కోకో గింజలకు కిలోకు 50 రూపాయలు ప్రభుత్వము చెల్లించిందని అని ఆయన తెలిపారు దీనికోసం 50 కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీబోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి 50 రూపాయలు నష్టపరిహారం, ఎకరానికి 5 వేలు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు ఉల్లి రైతులు అండగా నిలిచేందుకు కిలో 12 రూపాయలు చొప్పున కొలు గోలును ప్రారంభించిందని, అంతేకాకుండా హెక్టర్ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అంతేకాకుండా ఈ నెల 15 నెలల్లో రైతులకు 90శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందని భూసార పరీక్షలు ప్రారంభమై న్యూట్రిషన్ స్ ను రైతులకు అందిస్తుందని ఆయన తెలిపారు ధాన్యం కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేసిందని, గత ప్రభుత్వం పెట్టిన 1670 కోట్లు బకాయిలను కూడా తమ ప్రభుత్వమే చెల్లించిందని ఆయన తెలిపారు 15 నెలల్లో నే 68 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 18 వేల కోట్ల రైతుల ఖాతాలో జమ చేయడమైనది అని ఆయన తెలిపారు రైతులకు యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపిస్తుంది తమ కూటమి ప్రభుత్వం అని ఆయన తెలిపారు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ అండగా తమ ప్రభుత్వం నిలబడిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులను ఆదుకున్న చంద్రన్న.... 2014 2019 మధ్య కూడా చంద్రబాబు ప్రభుత్వం ఉన్న రైతులకు మద్దతు ధర ఇచ్చే ఆదుకున్నామని అంతేకాక 2019 అక్టోబర్ 19 తేదీన డోన్ మండలం గోసానిపల్లెని గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే ఉన్ని రైతు ఆత్మహత్య చేసుకోవటంతో వారి కుటుంబం రోడ్డున పడిందని 2016 లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7.723 మంది రైతులు నుండి 2. 77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి 7 కోట్లు చెల్లించి రైతులకు అండగా నిలిచింది చంద్రన్న అని ఆయన చెప్పారు 2018లో 9.740 మంది రైతుల నుండి 3. 48 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసి రూ 6 .45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వం మని పాతర్లరమేష్ తెలిపారు




# వెంటాడుతున్న వర్షాలు

అమరావతి, (చైతన్యరథం): 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో సోమవారం ఉత్తరాంధ్ర, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గురువారం నాటికి మరో అల్పపీడనం.. వాయుగుండంగా బలపడే అవకాశముందన్నారు. గురు, శుక్రవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, వేటకు వెళ్లిన మత్స్యకారులు బుధవారం లోపు తిరిగి రావాలని సూచించారు. వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానది వరద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు చేరుకుందని చేరనున్నదని, నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్‌జైన్ తెలిపారు.



# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

## చెక్కులు పంపిణీ చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

గోపాలపురం, (చైతన్యరథం): నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామంలో ప్రియాంకా మినీ ఫంక్షన్ హాలులో గోపాలపురం నియోజకవర్గానికి 18 వ విడతగా 30 చెక్కులకు రూ. 20 లక్షల 67 వేల రూపాయలు మంజూరూ చేయడం ద్వారా నియోజకవర్గంలోని పలు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక భరోసా కల్పించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు చెక్కులు అందజేశారు. ఇప్పటి వరకూ గోపాలపురం నియోజకవర్గంలో 558 కుటుంబాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గోపాలపురం నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే మద్దిపాటి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ పైడితల్లి అమ్మవారు పండుగ, నగరోత్సవాలకు ముస్తాబవుతున్న విజయనగరం







# సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

కొండేపి, (చైతన్యరథం): టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో 10 కోట్లతో చేపట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్, రోడ్లు డ్రైన్లు హై స్కూల్ ప్రహరీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని ప్రసంగించారు. మహానటుడిగా, ప్రజా నాయకుడిగా తెలుగుజాతి ధైర్యంగా నిలిచిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షునిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎన్టీఆర్ ప్రజాహిత పాలనకు సంక్షేమ పథకాల ఆధ్వర్యంలో తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు. రాజకీయాలలో మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించి, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడు. కూడు గుడ్డ నీడ ప్రతి పేదవానికి అందించాలన్న సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలలో అధికారాన్ని చేపట్టిన మహానుభావుడని కొనియాడారు. ఆనాడు ఎన్టీఆర్ భారతీయులకు రాముడుగా, కృష్ణుడిగా, శ్రీనివాసునిగా, శివునిగా, సత్యనారాయణ స్వామిగా సినిమాలలో చేసిన అనేక పాత్రలు నిలువెత్తు సాక్షాలుగా ఇప్పటికీ గుర్తుండిపోతాయి. పౌరాణిక జానపదాలలో అనితర సాధ్యంగా నటించిన ఎన్టీఆర్ మనకు ఇప్పటికీ గుర్తుండిపోతారన్నారు. ఎదవాడి పక్షాన నిలిచే ప్రజా నాయకుడు ఆయన, సామాన్యుల కోసం నిత్యం పరితపిస్తుంటారు. మార్చి 29న మాతృభాషను స్మరిస్తూ తెలుగుదేశం పార్టీని నెలకొల్పారు. 9 నెలల్లో అధికారం చేపట్టి ప్రపంచంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకు రాగలిగారు. ఎన్టీఆర్ అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఈ ప్రాంతంలో కూడా మనం ఇప్పటికీ చూస్తున్నాం. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రజల సంక్షేమం కోసం, పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. మనం ఏడాది కూటమి పాలన చూస్తున్నాం, ప్రతి గడపకు వెళ్ళగలుగుతున్నాం. సుపరిపాలన ఏడాది అనే పేరుతో ప్రతి ఇంటికి వెళుతుంటే ప్రతి ఇంట్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం వారి కళ్ళల్లో కనిపిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో దామచర్ల అంటే తెలియని వారు ఉండరు. జిల్లా రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన కుటుంబం దామచర్ల కుటుంబం.



దామచర్ల ఆంజనేయులు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. పెద్దలు దామచర్ల ఆంజనేయులు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం సర్పంచిగా 1962లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సమయంలో టీడీపీలో చేరి 1983లో పీడీసీసీ బ్యాంకు అధ్యక్షునిగా, 1990 తెదేపా జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడన్నారు. ఆయన 1994, 1999 ఎన్నికల్లో కొండపి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో దేవాదాయ శాఖ, మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆనాడు మా తాతయ్య, గొట్టిపాటి హనుమంతరావుతో సమకాలీకులు దామచర్ల ఆంజనేయులు, ప్రకాశం జిల్లా అభివృద్ధిలో వారు చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా ఈనాటి తరం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పరిటాల రవీంద్ర అంటే తెలియని వారు ఉండరన్నారు. తెలుగుదేశం పార్టీలో శాసనసభ్యులుగా, మంత్రిగా ప్రజాసేవ చేసిన ప్రముఖ ప్రజా నాయకుడు రవీంద్ర,. భూస్వాముల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాల బంజరు భూములను పేద ప్రజలకు అందేలా చేసిన కుటుంబం పరిటాల కుటుంబం. రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు చేరిన పరిటాల రవీంద్ర గారిని చూసి ఓర్వని అప్పటి కాంగ్రెస్ రౌడీలు రవీంద్రని హత్య చేశారన్నారు. అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ పరిటాల సేవలను స్మరించుకుంటూ ఉంటుందన్నారు. అటువంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం ఆదర్శప్రాయమన్నారు. ఈ ప్రాంతానికి రావడం, మీ అందరినీ కలుసుకోవడం, ఇటువంటి మహనీయుల విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# నిర్మాణ రంగానికి కూటమి ప్రభుత్వం అండ

## నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ 11వ ప్రాపర్టీ ఫెస్టివల్ -2025లో మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ, (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణ రంగం పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విజయవాడ ఏ కన్వెన్షన్లో నిర్వహించిన అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ –2025లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. గత 11 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ ఫెస్టివల్ నిర్విఘ్నంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గత ఐదేళ్లు ప్రభుత్వ నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో నిర్మాణ రంగం అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో 5ఎకరాలు కొనే పరిస్తితి ఉండేదన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో పరిస్థితి తారుమారైందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిర్మాణ రంగానికి అధిక ప్రాధాన్యం కల్పించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చామన్నారు. అదే సమయంలో మైనింగ్ పాలసీలో మార్పులతో నిర్మాణ రంగాన్ని బలోపేతం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ కూడా సహకరించాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే యజ్ఞంలో భాగస్వామిగా నిలవాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు.




# ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనలో ఆయన బాగా పని చేశారు

## నిశాంత్ కుమార్ అభినందన సభలో మంత్రి కొల్లు రవీంద్ర కితాబు

విజయవాడ, (చైతన్యరథం): ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేసిన ఘనత నిశాంత్ కుమార్దేనని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో విజయవాడ ఏ వన్ కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి పాల్గొన్నారు. గత ఐదేళ్లలో ఎక్సైజ్ వ్యవస్థను అధ్వానంగా తయారు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని ప్రక్షాళన చేశామన్నారు. అలాంటి విప్లవాత్మక నిర్ణయ సమయంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ గా నిశాంత్ కుమార్ తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. ఆయన పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చారన్నారు. ముఖేష్ కుమార్ మీనా, నిశాంత్ కుమార్, రాహుల్ దేవ్ శర్మ ఒక టీంగా ఏర్పడి ఎక్సైజ్ శాఖలో వినూత్న మార్పులు తీసుకొచ్చారన్నారు. ఎక్సైజ్ ఉద్యోగుల బదిలీల సమయంలో చిన్న మచ్చ కూడా లేకుండా పూర్తి చేశారన్నారు. గతంలో మన్యం జిల్లా కలెక్టర్గా ప్రధానమంత్రి నుంచి అవార్డు అందుకున్న ఘనత నిశాంత్ కుమార్కు దక్కిందన్నారు. కలెక్టర్ వెళ్తున్న అన్నమయ్య జిల్లాలో కూడా తన పనితీరుతో సవాళ్లను అధిగమించాలని కోరుకుంటున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.



# నివాస సముదాయాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ హామీ



తాడిగడప, (చైతన్యరథం): కానూరు గ్రామంలో మహాదేవపురం కాలనీ నుండి వృద్ధాశ్రమం వరకూ కోటి 53 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, విజయవాడ నగరానికి అతిసమీపంలో ఉండటం, జనావాసాలకు అనుకూలంగా ఉండటం, ఎక్కువ మంది ప్రజలు, కానూరు గ్రామంలో నివాససముదాయాలు, సొంత ఇళ్లు ఏర్పాటు చేసుకున్నారని, వారందరికి మౌలిక సదుపాయాలు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రయాణానికి వీలుగా ఏర్పాటు చేయడానికి నిధులు ప్రణాళికాబద్ధంగా ఖర్చు పెడుతున్నామని అన్నారు. ప్రస్తుతం 6 మీటర్ల వెడల్పుతో 255 మీటర్ల పొడవు, 8 మీటర్ల వెడల్పుతో 210, 150, 140 మీటర్ల పొడవు ఉండేలా మొత్తంగా 755 మీటర్ల పొడవు రోడ్డుకు 1 కోటి 53 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. కానూరు గ్రామంతో పాటు తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి పెద్దఎత్తున నిధులు సేకరించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సంబంధిత మంత్రులను నిరంతరం కలుస్తూ నిధులు అడుగుతున్నానని, పెనమలూరు నియోజకవర్గం ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ కల్చరల్ హబ్‌గా విజయవాడ నగరం

## ప్రముఖుల రాకతో విజయవాడ వైపు ఆసక్తిగా చూస్తున్న జాతీయ మీడియా

## విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి



విజయవాడ, (చైతన్యరథం): భవిష్యత్తులో విజయవాడ నగరాన్ని గ్లోబల్ కల్చరల్ హబ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. పున్నమి ఘాట్ లో విజయవాడ ఉత్సవ్ ఏర్పాట్లను గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాముతో కలిసి ఎంపీ శివనాథ్ పరిశీలించారు. పశ్చిమ నియోజకవర్గ టిడిపి నేతలు ఎంపీ కేశినేని శివనాథ్ కు విజయవాడ ఉత్సవ్ జెండాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతున్న కొద్దీ నగరం మరింత శోభాయమానంగా దర్శనమిస్తుందని, ఈ ఉత్సవం ప్రతి ఒక్కరికి సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోద పరమైన అనుభూతిని కలిగించేలా సిద్ధమైందని తెలిపారు. విజయవాడ ఎప్పుడూ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగానే నిలుస్తోంది. కానీ ఈసారి 'విజయవాడ ఉత్సవ్'తో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ఉత్సవం నగర గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత పెంచుతుందని ఎంపీ అన్నారు. ప్రజలు ఒకే వేదికపై కలుసుకోవాలి. ఆనందం పంచుకోవాలి. చిన్నా పెద్దా అందరూ కలిసి సంస్కృతి, సంప్రదాయం, వినోదం, సాంకేతికత అనుభూతిని పొందాలి. అదే ఉత్సవం వెనుక అసలు ఉద్దేశ్యం" అని ఎంపీ వివరించారు. ఈ ఉత్సవానికి నిర్వాహకులు తాము కాదు, అసలు నిర్వాహకులు విజయవాడ ప్రజలే. ఎవరి సహకారం లేకుండా ఈ ఉత్సవం విజయవంతం కావడం అసాధ్యం. అందుకే ప్రతి పౌరుడూ తమదైన వేదికగా భావించి ముందుకు రావాలి" అని శివనాథ్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల ఆరోపణలపై ఎంపీ స్పందిస్తూ "విమర్శలు చేయడం సులభం. కానీ ప్రజా ఉత్సవం ముందు వాటికి విలువ ఉండదు. ఈ నగరం అభివృద్ధి, గౌరవం కోసం జరుగుతున్న పండుగను అడ్డుకోవాలనుకునే వారి ప్రయత్నాలు ప్రజలే తిరస్కరిస్తారు" అన్నారు. ఈసారి జరిగే ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు వంటి ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో జాతీయ మీడియా ఆసక్తిగా చూస్తుందని ఎంపీ తెలిపారు. విజయవాడ ఉత్సవ్ మన గర్వకారణం. ఇది కేవలం ఉత్సవం కాదు, మన భవిష్యత్తు, మన సంస్కృతి, మన గౌరవానికి ప్రతీక. అందరూ తరలివచ్చి ఈ వేడుకలో భాగమవ్వాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు.





ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యకురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, క్లస్టర్ ఇన్చార్జ్ యేదుపాటి రామయ్య, క్లస్టర్ ఇన్చార్జ్ సుబ్బారెడ్డి , డివిజన్ అధ్యక్షులు సుబ్బయ్య, శివశర్మ, సంతోష్, పత్తినాగేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలా మాధవ,డివిజన్ ప్రధాన కార్యదర్శి పచ్చా మల్లిఖార్జున్, టిడిపి నాయకులు యువి శివాజీ,నారాయణ స్వామి, ఎమ్.డి అన్సార్, కుప్పిలి నాగబాబు, పీతాబుజ్జి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం వైద్యకళాశాలపై వైసీపీ దిగజారుడు విమర్శలు

## ఆగ్రహం వ్యక్తం చేసిన మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం మెడికల్ కళాశాలపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో ఉన్న గవర్నమెంట్ మెడికల్ కళాశాలను సందర్శించారు. ప్రజలకు అంకెలతో సహా నిజా నిజాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు జనసేన, బీజేపీ కార్యకర్తలు గవర్నమెంట్ కాలేజ్ బిల్డింగ్స్ సందర్శించి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలకు శాంక్షన్ ఇచ్చారని ఈ కాలేజీల నిర్మాణానికి 8450 కోట్లు అవసరమవుతాయని అప్పుడు అంచనా వేశారని, దానిలో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతంతో కాలేజీల నిర్మాణం గత ప్రభుత్వం పూర్తి చేయాలని కానీ రాష్ట్రంలో మొత్తంగా 16 శాతం పనులు మాత్రమే చేశారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మార్కాపురం మెడికల్ కాలేజీలో 14 లక్షలు 85 వేల అడుగుల నిర్మాణం చేపట్టవలసి ఉన్నదని కానీ కేవలం 3 లక్షల 60 వేల చదరపు అడుగులు మాత్రమే పూర్తి చేశారని వివరించారు. ఇప్పుడు వైసీపీనాయకులు మెడికల్ కాలేజ్ పూర్తి చేసామని మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాలని అంటున్నారని ఇప్పటికీ ఈ మెడికల్ కాలేజీలో 20 శాతం బాయ్స్ హాస్టల్ పనులు మాత్రమే పూర్తి చేశారని చెప్పారు. 80 శాతం గర్ల్స్ హాస్టల్ పనులు మాత్రమే పూర్తి అయ్యాయని, మెడికల్ కాలేజీలో కీలకమైన అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబులు బిల్డింగులు పూర్తి కాలేదని అన్నారు. 2024 జూన్ నెలలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధులుఈ కాలేజీని సందర్శించి ఏమున్నాయని ఇక్కడ తరగతులు ప్రారంభించాలని పెదవి విరిచారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 17మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి 8450 కోట్లు రూపాయలుగా అంచనా వేశారని గత ప్రభుత్వ హయాంలో మీరు ఖర్చు పెట్టింది కేవలం 1350 కోట్లు రూపాయలు మాత్రమేనని కానీ ఈ 17 మెడికల్ కాలేజీలపై 13 వేల కోట్లు రూపాయలు రుణంగా పొందారని ఆ డబ్బులు ఎక్కడికి పోయాయో వైసీపీ నాయకులు చెప్పాలని నిలదీశారు. మార్కాపురం మెడికల్ కాలేజ్ పూర్తికి ఇంకా 350 కోట్ల రూపాయలు పైగా డబ్బులు కావాలని గత పాలకులు ఖజానాను గుంపు గుత్తగా ఖాళీ చేసి పోయారని అందుకే ప్రైవేటు భాగస్వామ్యంతో త్వరలోనే టెండర్లు పిలిచి ఒక సంవత్సరం కాలంలో మెడికల్ కాలేజీలో తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని గత పాలకులు శిలాఫలకాలు వేసి పోయారని నిజంగా సిగ్గు ఉంటే ఈ వైసిపి నాయకులు గత పాలకుడిని ఎక్కడ ప్రాజెక్టు పూర్తయిందో నిలదీయాలని సవాల్ చేసారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 2014 ముందు వరకు 39.14% పూర్తి చేశారని, 2014 -19 మధ్యకాలంలో 16.16 % పనులు జరిగాయని, 2019-24 మధ్యకాలంలో వైసిపి పాలనలో కేవలం 2.06% పనులు మాత్రమే చేశారని, 2024- 25 మధ్య ఒకే ఒక్క సంవత్సరం తెలుగుదేశం పాలనలో 5.31% పనులు పూర్తయ్యాయని అన్నారు. తనకు మూడే లక్ష్యాలు ఉన్నాయని ఒకటి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులు కళ్ళల్లో ఆనందం చూడడం, త్వరలోనే మార్కాపురం జిల్లా సాధించడం, ఈ మెడికల్ కాలేజీని ఒక సంవత్సరం కాలంలో పూర్తి చేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడటం ఈ మూడు పూర్తయితే తెలుగుదేశం పార్టీని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని చెప్పారు. త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ మూడింటిని సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. మొదటగా ఎమ్మెల్యే ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో రాయవరం వద్దనున్న గురుకుల పాఠశాల నుండి మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు.




# దామచర్ల వర్ధంతి సందర్భంగా వికలాంగులకు వీల్‌చైర్ల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న హెూంమంత్రి వంగలపూడి అనిత



ఒంగోలు, (చైతన్యరథం): ఒంగోలు నగరం, గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా 100 మంది వికలాంగులకు ఉచిత వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెూం మినిస్టర్ వంగలపూడి అనిత , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయం లోని ఎన్టీఆర్, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకి నివాళులు అర్పించారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు చీరాల శాసనసభ్యుడు ఎంఎం కొండయ్య, పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు, కందుకూరు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తముల అశోక్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ టూరిజం బోర్డ్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత గారు, టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులుచదలవాడ చంద్రశేఖర్ తరతర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

ఒంగోలు, (చైతన్యరథం): తూర్పు నాయుడుపాలెంలో రూ. 10 కోట్లతో చేపట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్ రోడ్లు డ్రైన్లు హై స్కూల్ ప్రహరీ అభివృద్ధి పనులకు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు, దామచర్ల ఆంజనేయులు, పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు, పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు, గిద్దలూరు శాసనసభ్యుడ ఎముత్తముల అశోక్ రెడ్డి, చీరాల శాసనసభ్యుడు ఎం ఎం కొండయ్య, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఆర్డీటీ కోసం పార్టీలకతీతంగా పనిచేద్దాం

## అనంతపురం రౌండ టేబుల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేతల పిలుపు

అనంతపురం, (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురము జిల్లాలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సిఆర్ఏను పునరిద్ధరించాలని కోరుతూ సేవ్ ఆర్డీటీ పేరుతో స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీతరపున అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ... ఆర్డీటీ సంస్థ గత ఐదున్నర దశాబ్దాలుగా ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా పేదలకు నిస్వార్థంగా సేవలందిస్తోందన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండీ తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ వచ్చే వరకు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పోరాటం చేయాలన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన జిల్లా ఎమ్మెల్యేలు స్వయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడును కలిసి పరిస్థితి వివరించారన్నారు. వెంటనే ఆయన కూడా ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ కోసం స్వయంగా కేంద్రంతో మాట్లాడుతానని హామీనివ్వడం జరిగింది. ఆగస్టు 11న కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలందరూ కలిసి స్వయంగా ఢిల్లీలో కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసి ఆర్‌డిటి అందిస్తున్న ప్రజాసేవలు, ఇక్కడి పరిస్థితుల గురించి స్వయంగా వివరించారన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేయాల్సిందిగా జిల్లా బృందం అందరూ కలిసి విజ్ఞప్తి చేశారన్నారు. వెంటనే ఆయన కూడా సానుకూలంగా స్పందించి, సత్వరం న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారన్నారు. వెంటనే ఆర్డీటీ రెన్యూవల్‌కు ఐబి రిపోర్ట్ కోసం కేంద్రం సిఫార్సు చేసిందన్నారు. ఆ రిపోర్టు కోసం వేచి ఉన్నామన్నారు. ఈ రిపోర్టు మంజూరులో ఎలాంటి రాజకీయాలు, ఒత్తిడులు పనిచేయవన్నది అందరు గుర్తుంచుకోవాలన్నారు. ఆర్డీటీఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ కోసం భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు అందరం కలిసి రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ స్వయంగా పనిచేస్తున్నారని వెల్లడించారు.



# అయ్యో .. పలకా బలపం పట్టాల్సిన చిట్టి చేతులు!

## చలించిన మంత్రి లోకేశ్, కాయకష్టం చేస్తున్న పేద బాలికకు తక్షణం కేజీబీవీ పాఠశాల్లో సీటిచ్చి ఆదరించాలని ఆదేశం

మంత్రాలయం, (చైతన్యరథం): పలకాబలపం చేపట్టాల్సిన చేతులతో పలుగు, పారా పట్టడంపై వచ్చిన కథనాలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తెదేపా ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి చలించిపోయారు. మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి చొరవతో విద్యార్థిని జెస్సీకి ఆరవ తరగతి సీటును మంత్రాలయం మండలం చిలకలడోన కస్తూరిబా పాఠశాలలో కేటాయించారని బాలిక తల్లిదండ్రులు సంతోషమ్మా, కుమార్‌కు జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ సమక్షంలో ఇంటికి వెళ్లి మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్ రామకృష్ణ రెడ్డి తెలియజేశారు. మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సూచన మేరకు సంబంధిత అధికారులతో కలిసి జెస్సీకి అండగా ఉంటామని మంత్రాలయం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భరోసానిచ్చారు. పై కార్యక్రమంలో బూదురు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్లమెంటు సమావేశాలకు నూరుశాతం హాజరు

## ఎంపీ కలిశెట్టిని సత్కరించిన ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు

విజయనగరం, (చైతన్యరథం): పార్లమెంట్ సమావేశాలకు100 శాతం హాజరుతో దేశంలోనే ప్రథమ స్థానంలో వున్న విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడును వారి క్యాంపు కార్యాలయంలో దుస్సాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎచ్చెర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు డొంక సవరయ్య, దుంగ వెంకట్రావు,దువ్వాన సంతోష్, యాగాటి తవుడు, గండి సురేష్, కేత రామకృష్ణ, నిడగంట్ల రమణ, కుప్పిలి పోలరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# భూమన కరుణాకరరెడ్డికి చిప్పకూడు ఖాయం

## అవాకులు చెవాకులు పేలితే ఖబడ్దార్, ధ్వజమెత్తిన టీడీపీ నాయకుల హెచ్చరిక




తిరుపతి, (చైతన్యరథం): పరకామణి కుంభకోణంలో లక్షల కోట్లు కాజేసి తప్పును కప్పిపుచ్చుకుంటున్న మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి జైలు శిక్ష ఖాయం. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుడి కానుకలను కాజేసిన దోషులు పశ్చాత్తాపడితే వదిలేయాలని మీ రాజారెడ్డి, రాజశేఖర రెడ్డి, జగన్ రెడ్డి చట్టాలు చెబుతున్నాయా, దేవుడి పేరుతో అబద్ధాలను వల్లిస్తే ఊరుకునేది లేదు. అతి త్వరలోనే నిందితుందరూ జైలుకెళ్లడం తప్పదు అని రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ జి.నర్సింహ యాదవ్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, ఏపీయూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఊకా విజయ్‌కుమార్‌లు ధ్వజమెత్తారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై వారంతా విరుచుకుపడ్డారు. తొలుత యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్ మాట్లాడుతూ దేవుడి పేరుతో వైసీపీ నాయకులు అబద్ధాలు చెబుతున్నారో లేదా కూటమి ప్రభుత్వ నాయకులు అబద్ధాలు చెబుతున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. పరకామణి కుంభకోణం వైసీపీ హయాంలోనే జరిగిందని చెప్పడం కాకుండా అందులో ఎంత నొక్కేశారో చెప్పాలని ప్రశ్నించారు. పరకామణిలో ఒక మఠం తరుపున పనిచేస్తున్న రవికుమార్‌తో మీరు చేతులు కలిపి ఎన్ని లక్షల కోట్లు కాజేశారో, వాటిలో 1శాతం అనగా వంద కోట్లు మీరు తీసుకోగా మిగిలిన 99శాతం కానుకలను మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బదిలీ చేశారా లేదా అప్పట్లో ఉన్న ధర్మారెడ్డికి బదిలీ చేశారా లేక మీ బంధువులకు బదిలీ చేశారా అనేది చెప్పాలని నిలదీశారు. మాటల చాతుర్యంతో ప్రజలను మభ్యపెట్టలేవని హితవు పలికారు. ఇంకా అనేక అవినీతులు బయటపడతాయని, లక్షల కోట్లు కాజేసి బినామీ పేర్లకు బదిలీ చేసి కల్లబొల్లి కబుర్లు చెప్పడం మానుకోవాలన్నారు. నీ హయాంలోనే తప్పుజరిగినప్పుడు దానిపై ఎందుకు పూర్తిస్థాయిలో విచారణ జరిపించలేదని సవాల్ విసిరారు. మీ జగన్‌రెడ్డి కానీ మీరు కానీ స్వామివారికి పట్టువస్త్రాలు, తలనీలాలు సమర్పించిన దాఖలాలున్నాయా అంటూ అసహనం వ్యక్తం చేశారు. కోర్టుల ద్వారా మీ తప్పులు బయటపడుతుంటే వాటిని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లపై నెట్టేయడం సరికాదన్నారు. మా ఓపిక, సహనంతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. మీ వ్యాఖ్యలు చూస్తుంటే దొంగలే దొంగా దొంగా అని అరుస్తున్న చందంగా ఉందన్నారు. మీరు చేసిన తప్పులను ప్రశ్నించినందుకు మంత్రివర్యులు నారా లోకేష్ అజ్ఞాని అని మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అతని అజ్ఞానానికి, అవివేకానికి నిలువెత్తు నిదర్శమని శాప్ ఛైర్మన్ రవినాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరుణాకర్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టి పెరిగింది అంతా వేంకటేశ్వరుని పాదాల చెంతనే అన్నారు. అందుకే భయంకరమైన బాంబు పేలుడు నుంచి బయటపడి నేడు సుపరిపాలన అందిస్తున్నారన్ని విషయం గ్రహించాలన్నారు. టీటీడీ విషయంలో మీ నాయకుడు వైఎస్.రాజశేఖరరెడ్డి తప్పు చేశాడు కాబట్టే అతని శవం కూడా గుర్తించలేని విధంగా ఆనాడు ఆయన మరణించిన విషయాన్ని భూమనకు గుర్తు చేశారు. స్వామివారి ఆశీర్వాదాలు ఉన్నాయి కాబట్టే చంద్రబాబునాయుడు ఈనాటికి ప్రజాసేవలో కొనసాగుతున్నారన్నారు. యువనేత లోకేష్ గురించి మీ నాయకుడు జగన్‌కు కానీ మీకు కానీ లేదన్నారు. మీ నాయకుడు జగన్‌రెడ్డిలా చదువును మధ్యలో వదిలేసి పారిపోలేదన్నారు. ఏం మాట్లాడాలో తెలియని వ్యక్తి, పదాలు సరిగా పలకలేని వ్యక్తి గత ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌రెడ్డి మీకు నాయకత్వం వహించినంత దౌర్భాగ్యం ఎక్కడా ఉండదన్నారు. రాష్ట్రంలో జ్ఞానం, భాషాపరిజ్ఞానం లేని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మీ నాయకుడైన అజ్ఞాని జగన్‌రెడ్డేనని దుయ్యబట్టారు. పరకామణిలో కాజేసిన వందల కోట్లు దొంగతనంలో చంద్రగిరిలో టీటీడీకి చెందిన దేవస్థానం చెరువు వద్ద జరిగిన రవికుమార్‌తో మీరు చేసుకున్న మధ్యవర్తిత్వంలో కొన్ని ఆస్తులను తీసుకుని మరికొన్ని ఆస్తులను మీ బినామీల మీదకు మార్చారని అన్నారు. చంద్రగిరిలోని డోర్నకంబాల దగ్గర 8 ఎకరాలు భూమిని ఎవరి పేరుమీదకు మార్చారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి దీనికి సమాధానం చెప్పాలన్నారు. మంగళంలోని ఆస్తులను ఎవరి పేరు మీదకు మార్చారో తెలియజేయాలని నిలదీశారు. రవికుమార్ ఆస్తులను సీజ్ చేశారని భూమన అబద్ధాలు చెబుతున్నారన్నారు. ఇవన్నీ కూడా విజిలెన్స్ విచారణలో తేలతాయన్నారు. వందల కోట్లు కాజేసిన రవికుమార్ పశ్చాత్తాపం పడ్డాడని, అతడిని వదిలేయమని భూమన వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పుజేసిన దోషులు పశ్చాత్తాపడితే విడిచిపెట్టాలని మీ రాజారెడ్డి, రాజశేఖరరెడ్డి, జగన్‌రెడ్డి చట్టాల్లో ఉన్నాయా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్డర్లు, మానభంగాలు చేసినవారందరూ పశ్చాత్తాపడితే వదిలేయమని మీ వైసీపీ చట్టాల్లో ఉన్నాయా అంటూ ధ్వజమెత్తారు. రవికుమార్ పేరుమీద ఉన్నఆస్తులు 17 కోట్లు కాదని, 183 కోట్ల ఆస్తులు అతని పేరు మీదు ఉన్నాయని, అవన్నీ కూడా ఎవరెవరికీ బదిలీ చేశారో తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ఓ స్థానిక విలేకరని అక్రమంగా అరెస్టు చేయించడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఒక ఎస్పీ స్థాయి వ్యక్తి, ఒక ఛైర్మన్, ఈఓ, సీఎమ్‌ఓలో ఓ ముఖ్యమైన అధికారి హస్తం ఇందులో ఉందన్నారు. జగన్‌రెడ్డి కూడా ఇందులో భాగమేనన్నారు. వాస్తవాలన్నీ బయటపడుతుండటంతో ప్రస్తుత ఛైర్మన్ మీద నోరుపారేసుకుంటే ఊరుకోమన్నారు. బాబాయ్ హత్య కేసులో జగన్‌రెడ్డి ఏ విధంగా ప్రవర్తించాడో కరుణాకర్ రెడ్డి కూడా ప్రస్తుతం అలాగే నడుస్తున్నారన్నారు. స్వామివారి విషయంలో ఎవరినీ కూడా విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం అంటే నీ ఇంటి దగ్గర ఉండే జెరాక్స్ సెంటర్ అనుకుంటున్నావా కరుణాకర్ రెడ్డి అంటూ తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ మండిపడ్డారు. పరకామణి కుంభకోణంలో దొంగ దొరికినా కూడా చర్యలు తీసుకోకుండా దొంగలతో మధ్యవర్తిత్వం చేయడం సిగ్గుచేటన్నారు. అదేమైనా మీ వ్యాపారమా, భక్తుల కానుకలను దోచుకున్నవారితో మధ్యస్తాలు చేయడం దారుణమన్నారు. దేవుడంటే నీకు కానీ, నీ కుటుంబానికి కానీ భయం లేదన్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగితే ఉద్యోగాలు తొలగించి జైలుకు పంపించామన్నారు. నువ్వు సంపాదించిన ఆస్తులన్నీ టీటీడీలో దొంగిలించనవేనని, ఆ దేవుడు నిన్ను విడిచిపెట్టడని హెచ్చరించారు. చేసిన తప్పులన్నీ చేసి ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అసత్యప్రచారాలు చేస్తే ఊరుకోమన్నారు. కరుణాకర్ రెడ్డి అవినీతి, అక్రమాలు బయటపడినప్పుడు వాటిని దారి మళ్లించేందుకు అసత్యప్రచారాలకు తెరలేపడం ఆయన పరిపాటిగా మారిందని ఏపీయూఎఫ్ఐడీసీ డైరెక్టర్ ఊకా విజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. పరకామణి కుంభకోణంలో దొంగలను లోక్ అదాలత్ ద్వారా విడిచిపెట్టడం టీటీడీ చరిత్రలో ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందన్నారు. 29-4-2023న జరిగిన ఈ సంఘటనలో అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, తిరుమల సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హస్తం ఉందన్నారు. ఆరోజు దొంగ దొరికినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా 17రోజులపాటు అతనిని చిత్రహింసలకు గుర్తుచేసి అతని ఆస్తులను బదిలీ చేయించుకున్నారన్నారు. వెంకటేశ్వరస్వామి అంటే మాజీ ముఖ్యమంత్రికి గౌరవం లేదని, అతని హయాంలో టీటీడీని ఆదాయ వనరుగా మాత్రమే చూశారన్నారు. రవికుమార్‌కు అత్యంత సన్నిహితుడు జయచంద్రరెడ్డి చంద్రగిరిలో ఉంటాడని, రవికుమార్‌కు చెందిన 15కోట్లు ఆస్తులు అతని దగ్గర ఉన్నాయని, అతనే రవికుమార్ తరుపున మధ్యవర్తిత్వంలో ఉన్నాడని అన్నారు. ఏ క్షణంలోనైనా ఏదో అవినీతి విషయంలో జైలుకు వెళ్లడం తప్పదని భూమనకు తెలుసన్నారు. 16నెలల్లో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకెళ్తుందన్నారు. రాష్ట్రంలో జరగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకునేందుకే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీని కేంద్రంగా చేసుకుని అసత్యప్రచారాలు చేస్తున్నారని నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం విమర్శించారు. దమ్ముంటే రాజకీయంగా కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కొనాలని, అంతేకాని దేవుడిని అడ్డం పెట్టుకుని అసత్యప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ ఎన్.మహేష్ యాదవ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ మార్పులతో దేశంలో సరికొత్త చరిత్ర

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతోందని, పేద మధ్య తరగతి వర్గాలకు ఇది డబుల్ బొనంజా అని అభివర్ణించారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రధాని ప్రసంగించారు. జీఎస్టీతో వన్ నేషన్-వన్ ట్యాక్స్ కలలు సాకరమయ్యాయని అన్నారు. జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు జీఎస్టీ మార్పులు సహకరిస్తాయని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో దేశంలో రకరకాల పన్నులతో ప్రజల్లో గందరగోళం ఉండేదని, జీఎస్టీ ఆ గందరగోళం నుంచి బయట పడేసిందని చెప్పారు. రేపట్నించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయని, కొత్త జీఎస్టీ వల్ల ఉత్పత్తిదారులు, వినియోగదారులకు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. 12 శాతం పన్ను ఉన్న 99 శాతం వస్తువులు 5 శాతం పన్నులోకి వచ్చాయని, పేదలు వాడే అనేక వస్తువులపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందని చెప్పారు. సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని, అదే విధంగా దేశ ప్రజల పొదుపు కూడా పెరుగుతుందని మోదీ చెప్పారు. అన్ని రాష్ట్రాలతో చర్చించిన తర్వాతే ఇంత పెద్ద సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. దేశంలో కొత్త మధ్యతరగతి వర్గం పెరుగుతోందని, వారికి ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పారు. పర్యాటక రంగానికి జీఎస్టీ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. హోటల్స్ సేవలపైనా జీఎస్టీ తగ్గించామని తెలిపారు. సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయని చెప్పారు. ఎంఎస్ఎంఈలు లాభపడతాయన్నారు.

**పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు**
**జాతిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగం**



**మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి**

ప్రధాని మంత్రి ఈ సందర్భంగా మరోసారి మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశం సమృద్ధిగా ఉండాలంటే దేశీయ ఉత్పత్తులే వాడాలని సూచించారు. మన ఉత్పత్తుల నాణ్యత దేశ గౌరవాన్ని మరింత పెంచుతోందని, నాగరి క్ దేవోభవ అనే మంత్రంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ దిశగా చేపట్టిన నెక్స్ట్ జనరేషన్ జీఎస్‌టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. జీఎస్‌టీ సంస్కరణలతో సమాజంలోని అన్నివర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, ఇది బచత్ ఉత్సవం అని అభివర్ణించారు. ఇటీవల ఆదాయం పన్ను మనహాయింపు పరిమితిని పెంచామని, దానితో పాటు ఇప్పుడు జీఎస్టీ సంస్కరణల వల్ల దేశ ప్రజల పొదుపు రూ. 2.5 లక్షల కోట్లకు చేరుతుందని చెప్పారు. భిన్న రకరకాల పన్నుల నుంచి దేశ ప్రజలకు విముక్తి కల్పించి, ఏకీకృత వ్యవస్థను ప్రవేశపెట్టామని తెలిపారు.

**పేదరికం నుంచి 25 కోట్ల మందికి విముక్తి**

కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా చేసిన కృషితో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందారని ప్రధాని చెప్పారు. నియో-మిడికల్ క్లాస్‌గా ఉండే ఈ 25 కోట్ల మంది ప్రజలు భారతదేశ వృద్ధి కథలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. రేపట్నించి కేవలం 5, 18 శాతం శ్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయని, దీంతో ప్రతి వస్తువు ధర దక్కుతుందని చెప్పారు.



### కబడ్డీ మ్యాచ్ సందర్భంగా
## తీవ్ర విషాదం.. ముగ్గురు మృతి

కబడ్డీ మ్యాచ్ సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కరెంట్ షాక్ కారణంగా ముగ్గురు చనిపోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం కొండగావ్ ప్రాంతంలోని రవస్వాహీ గ్రామంలో కబడ్డీ మ్యాచ్ జరుగుతూ ఉంది. కొంతమంది మ్యాచ్ జరుగుతున్న ప్రాంతంలో టెంట్‌లో కూర్చున్నారు. ఎంతో ఆసక్తిగా మ్యాచ్ చూస్తూ ఉన్నారు. ఇలాంటి సమయంలో టెంట్ కోసం భూమిలో పాతిన ఇనుప రాడ్డులో కరెంట్ పాస్ అయింది. ఈ విషయం తెలియని ఓ వ్యక్తి రాడ్డుపై చెయ్యి వేశాడు. అతడికి షాక్ కొట్టింది. అతడితో పాటు అతడ్ని పట్టుకున్న మరో ఐదుగురికి కూడా కరెంట్ షాక్ కొట్టింది. అందరూ అక్కడే కుప్పకూలిపోయారు. మ్యాచ్ ఆగిపోయింది. స్థానికులు బాధితులను హుటాహుటిన దగ్గరలోని విశ్రమ్‌పురి ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు ముగ్గురు అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. ప్రాణాలతో బయటపడ్డ మరో ముగ్గురికి చికిత్స అందించారు. వీరిలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు విశ్రమ్‌పురి ఆస్పత్రికి వెళ్లారు. చనిపోయిన వారిని సతీష్ నేతమ్, శ్యామలా నేతమ్, సునీల్ శోరీలుగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 11-12 తరగతుల్లో నైపుణ్య ఆధారిత విద్య

న్యూఢిల్లీ: భారత విద్యావ్యవస్థలో మరిన్ని మంచి మార్పులు త్వరలో రాబోతున్నాయి. దండగమారి చదువులంటూ వస్తున్న విమర్శల్ని, ఉద్యోగాలకు తగిన నైపుణ్యం కల్గిన అభ్యర్థులు దొరకడంలేదన్న అసంతృప్తుల్ని తిప్పికొట్టేలా నిర్మాణాత్మక చర్యలు జరుగబోతున్నాయి. త్వరలో ఎన్‌సీఈఆర్‌టీ 11-12వ తరగతుల పాఠ్యాంశాలలో నైపుణ్య ఆధారిత (స్కిల్-బేస్డ్) లెర్నింగ్‌ను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. ఈ ప్రణాళిక ప్రకారం రాష్ట్రీయ విద్యా భవన్ ద్వారా 11వ, 12వ తరగతుల సిలబస్‌లో స్కిల్ ఆధారిత మాడ్యూల్స్‌ను చేర్చనున్నారు. ఇందులో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, హెల్త్‌కేర్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి ఆధునిక రంగాల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారు. 'విద్యార్థులు పుస్తకాలతో మాత్రమే పరిమితం కాకుండా, రియల్-వరల్డ్ స్కిల్స్‌తో సిద్ధమవ్వాలి.. ఇది భారత్‌ను గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చుతుంది' అని కేంద్ర విద్యా, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఈ చర్య భారత్‌లో 50 శాతం కంటే ఎక్కువ మంది యువతకు ఉద్యోగాలు అందించడం లక్ష్యం. 2026-27 అకడమిక్ ఇయర్ నుంచి ఈ మార్పులు అమలులోకి వస్తాయని, రాష్ట్రాలతో కలిసి పైలట్ ప్రాజెక్ట్‌లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

### డిప్యూటీ సీఎం అకౌంట్ హ్యాక్..
## పాక్, టర్కీ జెండాలతో పోస్ట్ వైరల్

మహారాష్ట్ర నుంచి ఓ షాకింగ్ వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఎక్స్ ఖాతా ఈరోజు ఉదయం హ్యాక్ అయ్యింది. ఆ క్రమంలో హ్యాకర్లు ఈ ఖాతా నుంచి పాకిస్తాన్, టర్కీ జెండాలతో కూడిన చిత్రాలను పోస్ట్ చేసి సంచలనం సృష్టించారు. ఈ పోస్ట్‌లు చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఇవి చూసిన మరికొంత మంది ఒక్కసారిగా చర్చించడం మొదలుపెట్టారు. డిప్యూటీ సీఎం ఖాతా హ్యాక్ కావడం, అది కూడా ఇతర దేశాల జెండాలను పోస్ట్ చేయడం అనేక మందిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ పోస్ట్‌లు కొద్ది సేపట్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ హ్యాకింగ్ సమాచారం అందుకున్న కొద్ది సేపటికే, షిండే టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. అనధికారికంగా పోస్ట్ చేసిన అన్ని పోస్ట్‌లను తొలగించింది. షిండే ఖాతాను సురక్షితంగా తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు ఆ ఖాతా మళ్లీ సాధారణ స్థితిలో కొనసాగుతోంది. టెక్నికల్ బృందం ఈ ఘటనపై దృష్టి సారించి, మరిన్ని భద్రతా చర్యలు తీసుకుంటోంది.



## నేటి నుంచే భారత్-అమెరికా వాణిజ్య చర్చలు


భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ సోమవారం నుంచి అమెరికాలో పర్యటించబోతున్నారు. దీర్ఘకాలంగా ఇరుదేశాల మధ్య ఆలస్యమవుతున్న వాణిజ్య ఒప్పందం చర్చలను ముందుకు నడిపించనున్నారు. ఇటీవలి ఇరు దేశాల చర్చల్లో పురోగతి సాధించిన తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. భారత ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ పర్యటన ద్వారా రెండు దేశాలకు మేలు చేసే వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించింది. కాగా, గత వారం అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ బ్రెండన్ లించ్ నేతృత్వంలోని యూఎస్ డెలిగేషన్, భారత చీఫ్ నెగోషియేటర్ రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత అధికారులతో న్యూఢిల్లీలో సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ చర్చలను సానుకూల, ముందుచూపు చర్చలుగా భారత్ అభివర్ణించింది. అయితే, ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన హెచ్1బి వీసా ఫీజులపై



హైక్, రష్యన్ ఆయిల్ కొనుగోళ్లను తగ్గించాలని.. భారత ఫార్మ్, డైరీ మార్కెట్లను అమెరికా కంపెనీలకు తెరవాలని లాంటి అంశాలు చర్చకు వస్తాయో లేదో స్పష్టం కాలేదు. ఇటీవల కొంత కాలంగా భారత-అమెరికా వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శుక్రవారం హెచ్1బి వీసాకు సంవత్సరానికి లక్ష డాలర్ల ఫీజు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది భారత ఐటీ సర్వీసెస్ ఇండస్ట్రీపై ప్రభావం చూపుతుందని భారత్ తెలిపింది. అలాగే, రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై భారత్‌పై 25శాతం జరిమానా టారిఫ్ విధించి, మొత్తం టారిఫ్‌లను 50శాతానికి పెంచారు. ఆగస్టు 25-29 మధ్య న్యూఢిల్లీకి వచ్చేందుకు ప్లాన్ చేసిన అమెరికా డెలిగేషన్ చర్చలు ఆగిపోవడంతో రద్దైంది. ఇదిలా ఉండగా ట్రేడ్ డేటా ప్రకారం, ఆగస్టులో భారత్, అమెరికాకు చేసిన ఎగుమతులు 6.86 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇవి జులైలో 8.01 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సెప్టెంబర్ నుంచి టారిఫ్‌ల పూర్తి ప్రభావం కనిపిస్తుందని ఎగుమతిదారులు హెచ్చరిస్తున్నారు. ఇక రేపటినుంచి జరుగబోతున్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పర్యటన ద్వారా భారత, అమెరికా వాణిజ్య ఒప్పందం వైపు మరో అడుగుపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్..ఎలక్షన్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ: బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ సమాయత్తమవుతోంది. ఇందుకోసం సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఈసీ ఆదేశాలిచ్చింది. ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్-నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్టు సంకేతాలిచ్చింది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. లాంఛనంగా సెప్టెంబర్ 30వ తేదీని చివరితేదీగా నిర్ణయించారు. చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీ ఆదేశాలిచ్చింది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరిసారిగా 2008లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002-2004




మధ్య జరిగింది. బీహార్ తర్వాత దేశ వ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. పుట్టినస్థలం రికార్డులను పరిశీలించి అక్రమ విదేశీ వలసదారులను జాబితా నుంచి తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

# అది.. వన్‌టైమ్ ఫీజే!




- హెచ్1బి వీసాపై వైట్‌హౌస్ క్లారిటీ
- కొత్త నిబంధనలు వాళ్లకు వర్తించవు..
- భారత ఎంబసీ హెల్ప్‌లైన్ ఏర్పాటు..

హెచ్1బీ వీసా రుసుము అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వైట్‌హౌస్ చేసిన పరస్పర విరుద్ధ ప్రకటనలు గందరగోళానికి గురి చేశాయి. ఈ విషయంలో సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. హెచ్1బీ వీసా రుసుమును లక్షల డాలర్లకు పెంచుతున్నట్టు తొలుత డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేశారు. దీంతో వీసా హోల్డర్లు, దరఖాస్తుదారులు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో యూఎస్‌లో ఉన్న టెక్ కంపెనీలు.. తమ ఉద్యోగులు వెంటనే యూఎస్‌కు తిరిగి రావాలంటూ మెయిల్స్ పంపించాయి. ఇది అనేకమందిని కలవరపాటుకి గురిచేసింది. ఇప్పుడు దేశం వీడితే మళ్లీ యూఎస్‌లోకి అడుగు పెట్టలేమేమో అని కంగారుపడ్డారు. దీంతో తమ ప్రయాణాలను రద్దు చేసుకున్నారు.. ట్రంప్ ప్రకటన చేసిన కాసేపటికి 'లక్ష డాలర్లు అనేది వన్ టైమ్ ఫీజు మాత్రమే'నంటూ వైట్‌హౌస్ ప్రకటన చేసింది. ఈ క్రమంలోనే అనేకమంది తమ విమాన టికెట్లను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్టు నుంచి భారత్‌కు వస్తోన్న ఓ విమానం టేకాఫ్‌కు కొద్దిసేపటి ముందు భారతీయ ప్రయాణికులు దిగిపోయారని సమాచారం.

ఈ నేపథ్యంలో విమానం మూడు గంటలు ఆలస్యంగా నడిచిందంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తన పెళ్లి కోసం చేయాల్సిన ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందంటూ మరో వ్యక్తి పోస్టు పెట్టినట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి.

**కొత్త నిబంధనలు వీళ్లకు వర్తించవు..**

హెచ్1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్, వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ చేసిన ప్రకటన గందరగోళం సృష్టించడంతో.. శ్వేతసౌధం మళ్లీ పలు అంశాలపై స్పష్టతనిచ్చి గందరగోళం తొలగించే యత్నం చేసింది. ఈక్రమంలో లక్ష డాలర్లు వన్‌టైం ఫీజుగా తేలింది. అమెరికా కాలమానం ప్రకారం 21వ తేదీ మొదలయ్యాక అర్ధరాత్రి 12.01నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అంటే మన కాలమానం ప్రకారం సుమారు ఉదయం 9.31 గంటలకు అమల్లోకి వచ్చింది. ఈ నిబంధన సెప్టెంబర్ 21కంటే ముందే దాఖలు చేసిన హెచ్1బీ వీసా పిటిషన్లకు వర్తించదని అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వెల్లడించింది. హెచ్1బీ వీసా కేటాయించాలని కంపెనీలు అధికారికంగా చేసుకొనే దరఖాస్తును పిటిషన్‌గా వ్యవహరిస్తారు. ఇప్పటికే ఆమోదం లభించిన పిటిషన్లు కూడా దీని పరిధిలోకి రావని వెల్లడించింది. ఇక ఇప్పటికే హెచ్1బీ వీసా చెల్లుబాటులో ఉన్నవారు కూడా అమెరికాకు రాకపోకలు సాగించవచ్చని తెలిపింది. ఈమేరకు యుఎస్‌సీఐఎస్ డైరెక్టర్ జోసెఫ్ ఎడ్‌లో ఒక మెమోలో వెల్లడించారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు తమ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వీసాదారుల ప్రయాణ హక్కులపై కొత్త నిబంధన ప్రభావం చూపదన్నారు.


**భారత ఎంబసీ హెల్ప్‌లైన్ ఏర్పాటు..**

అమెరికా ప్రభుత్వం హెచ్1బీ వీసా ఫీజును భారీగా పెంచడంతో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం స్పందించింది. భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్‌ను ఏర్పాటు చేస్తూ.. భారతీయులకు మాత్రమే అత్యవసర సాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపింది. హెచ్1బీ వీసాల్లో అత్యధికంగా 72శాతం వరకు భారతీయులకే కేటాయిస్తున్నారు.

# సుద్దులు చెబుతున్న దాయాది!

*పొరుగు రాష్ట్రాలు కలిసి ఉండాలట - లండన్‌లో పాక్ పీఎం చవాకులు..*

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశంపై మరోసారి విషం చిమ్మారు. సమస్యను పరిష్కరించకుండానే భారత్‌‒ పాక్‌ల మధ్య సాధారణ సంబంధాలు ఏర్పడతాయని ఎవరైనా విశ్వసిస్తున్నారంటే.. వారు భ్రమలో జీవిస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. లండన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈమేరకు అవాకులు చవాకులు పేలారు. ప్రాంతీయంగా శాంతిని నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నాలు చేయాలని పేర్కొనడం గమనార్హం. "భారత్‒పాకిస్థాన్ పొరుగు దేశాలు. కలిసి ఉండటం నేర్చుకోవాలి. అయితే, కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించనంత వరకూ సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోలేవు. కశ్మీరీ ప్రజల త్యాగాలను వృథా కానివ్వం. భారత్ సహకారం అందించే బదులు.. పోరాట ధోరణిని



అవలంబిస్తోంది. పహల్గాం ఘటనపై దర్యాప్తు చేయడానికి ఒక అంతర్జాతీయ కమిటీని ఏర్పాటు చేయాలని కోరాం. శాంతియుతంగా జీవించాలా? లేదా పోరాటం కొనసాగించాలా? అనేది మన చేతుల్లోనే ఉంది" అని షరీఫ్ నోరుపారేసుకున్నారు. "భారత్‌తో నాలుగు యుద్ధాలు చేశాం. దీనికి బిలియన్ల డాలర్లు ఖర్చయ్యాయి. ఆ నిధులను పాక్ ప్రజల అభివృద్ధికి ఉపయోగించాల్సింది" అని వ్యాఖ్యానించారు.

ఇజ్రాయెల్‒ హమాస్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. గాజాలో 65 వేలమందికి పైగా ప్రజలు ప్రాణత్యాగం చేశారన్నారు. ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఇదిలా ఉండగా.. ఉగ్రవాదంపై చర్యలు తీసుకునేవరకు పాకిస్థాన్‌తో చర్చల ప్రసక్తే లేదని భారత్ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# కాదంటే.. కఠినచర్యలే!

- బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను ఇచ్చేయాలన్న ట్రంప్
- ఆఫ్ఘానిస్థాన్‌కు అమెరికా హెచ్చరికలు

మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆఫ్ఘానిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్టు ఇటీవల ఆయన పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాన్ని తిరిగి ఇవ్వకపోతే ఆఫ్ఘాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటానని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను నిర్మించిన వారికి అంటే.. అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అలా చేయకపోతే.. తాను తీసుకునే నిర్ణయం చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఇదే విషయంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బగ్రామ్ ఎయిర్‌బేస్ స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గాన్‌తో చర్చలు జరుపుతామన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని వారు అలా చేయకపోతే తానేం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు. ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా దళాలను అక్కడికి పంపుతారా? అని ఈ సందర్భంగా ఓ విలేకరి ప్రశ్నించగా.. బదులిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు.



చైనా అణు క్షిపణులు తయారు చేసే ప్రదేశానికి సమీపంలో ఉన్న అత్యంత వ్యూహాత్మకమైన బగ్రామ్ ఎయిర్ బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్టు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. చైనా అణ్వాయుధ ఉత్పత్తి కేంద్రాలకు ఇది అతి దగ్గరగా ఉంటుందని, కేవలం గంట వ్యవధిలో వెళ్లొచ్చని వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయంపై బీజింగ్ స్పందిస్తూ.. అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉందని అభిప్రాయపడింది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడంవల్ల మద్దతు లభించదని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. యూఎస్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్టు అఫ్గాన్ అధికారులు ఇప్పటికే పేర్కొన్నారు.

# ప్రతీకార సమయమిది..

- రాజకీయ శత్రువుపై చట్టపరమైన చర్యలు
- పామ్ బోండీకి ట్రంప్ సీక్రెట్ మెసేజ్ వైరల్



తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్ వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు. అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్ బోండీతో ట్రంప్ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేము. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. మాజీ ఎఫ్‌బీఐ డైరెక్టర్ జేమ్స్ కోమీ, కాలిఫోర్నియా డెమోక్రటిక్ సెనెటర్ ఆడమ్ షిఫ్, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌నకు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్లుగా ఉంది.

ట్రంప్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టి ఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీనిగురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు. యూఎస్ అటార్నీ జనరల్ ఆమె అద్భుతంగా పనిచేస్తోందన్నారు. కానీ, తన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు వర్జీనియాలోని లిండ్సే హోలిగాన్ వంటి ప్రాసిక్యూటర్ అవసరమని అభిప్రాయపడ్డారు. ఆమెను యూఎస్ అటార్నీగా నామినేట్ చేస్తానని ప్రకటించారు. లిండ్సే అందరికీ సమాన న్యాయం చేస్తారని వ్యాఖ్యానించారు.

# మాగా, 4చాన్ విద్వేషం!

- కావాలనే విమాన టికెట్లను బ్లాక్ చేసిన వైనం
- భారతీయులను యూఎస్ రాకుండా చేయడానికే..

అమెరికాలో ట్రంప్ మద్దతుదారుల బృందమైన 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ అగైన్), ఆన్‌లైన్ ఫోరమ్ 4చాన్.. ఆందోళనలో ఉన్న భారతీయ హెచ్1బీ వీసాదారులను ఇబ్బంది పెట్టేందుకు యత్నించాయి.ఇందుకోసం 'క్లాగ్ ది టాయిలెట్' పేరిట ఆపరేషన్ నిర్వహించినట్టు కథనాలు వెలు వడుతున్నాయి. ట్రంప్ బృందం నిన్న ప్రకటించిన దాని ప్రకారం హెచ్1బీ వీసాల కొత్త నిబంధన ఆదివారంనుంచి అమల్లోకి రానుండటంతో చాలా కంపెనీలు ఇతర దేశాల్లోని తమ హెచ్1బీ వీసా ఉద్యోగులను తక్షణమే బయల్దేరి అమెరికా వచ్చేయాలని కోరాయి. ఈరకం వీసాదారుల్లో ఎక్కువమంది భారతీయులున్నారు. స్వదేశంనుంచి అమెరికా వెళ్లేందుకు విమాన టికెట్ల కోసం ఇబ్బంది పడ్డారు. దీంతో వాటి ధరలు రూ.40వేలనుంచి రూ.80వేలకు చేరుకున్నాయి. ఈ క్రమంలో భారతీయులు అమెరికాకు తిరిగి రాకుండా '4చాన్' అనే ఆన్‌లైన్ ఫోరమ్ విమాన టికెట్లను పూర్తిగా కొనుగోలు చేయకుండా.. రిజర్వేషన్ల పేరిట బ్లాక్ చేసేందుకు యత్నించింది. హెచ్1బీ వీసాదారులు టికెట్లను కొనుగోలు చేయకుండా అడ్డుకునేందుకు ఇలా చేసినట్టు తెలుస్తోంది. దీనిని ఎలా చేయాలోకూడా సవివరంగా చెప్పి.. టిప్స్ ఇస్తూ ఆన్‌లైన్‌లో పోస్టు చేసింది. భారత్‌నుంచి వచ్చే విమానాల టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుగా పలు విండోలను తెరిచి.. పలు ఫ్లైట్లలో సీట్లను ఎంచుకొని 15 నిమిషాలు వదిలేయాలని పేర్కొంది. సీటు హోల్డ్ అనే ఫీచర్ను వాడుకొని ఇలా చేసింది. ఏకకాలంలో పలు విమానాలను ఎంచుకోవాలని సూచించింది. 'భారతీయులను వారి స్వదేశంలోనే ఉంచాలనుకుంటున్నారా..? రిజర్వేషన్ వ్యవస్థను బ్లాక్ చేయండి' అని పిలుపునిచ్చింది. ఆ తర్వాత కొందరు తాము బ్లాక్ చేసిన సీట్ల స్క్రీన్ షాట్లను ఆన్‌లైన్‌లో పోస్టు చేశారు. ఓ యూజర్ ఏకంగా 100 సీట్లను తొక్కిపట్టినట్టు పేర్కొన్నాడు. ట్రంప్ ప్రకటన వెలువడిన తర్వాత పలు కంపెనీలు ఉద్యోగులను తిరిగి రమ్మనడంతో చాలామంది కంగారుపడ్డారు. కానీ, శనివారం అర్ధరాత్రికి దీనిపై స్పష్టత రావడంతో హెచ్1బీ వీసాదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే ఉన్నవారికి లక్ష డాలర్ల ఫీజు వర్తించదని శ్వేతసౌధం పేర్కొంది.

చైతన్యరథం



# పాక్‌కు మళ్లీ పరాభవం

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ టీమిండియా విజయం సాధించింది. ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 6 వికెట్ల తేడాతో మరోసారి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. అభిషేక్ శర్మ(39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులతో 74) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. సహిబ్జాద ఫర్హాన్(45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులతో 58) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫహీమ్ అష్రఫ్(8 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 20 నాటౌట్) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో శివమ్ దూబే(2/33) రెండు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్ చెరొక వికెట్ పడగొట్టారు. టీమిండియా ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం పాకిస్థాన్‌కు కలిసొచ్చింది. లేకుంటే ఆ జట్టు తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది.

అనంతరం భారత్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి 7 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీకి తోడుగా..శుభ్‌మన్ గిల్(28 బంతుల్లో 8 ఫోర్లతో 47), తిలక్ వర్మ(19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 30 నాటౌట్) మెరుపులు మెరిపించారు. పాకిస్థాన్ బౌలర్లలో హారిస్ రౌఫ్(2/26) రెండు వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ చెరో వికెట్ తీసారు.

### అభిషేక్ శర్మ విధ్వంసం..

172 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా తమ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించింది. మరోసారి అభిషేక్ శర్మ ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. షాహిన్ అఫ్రిది, అబ్రర్ అహ్మద్, సైమ్ అయుబ్‌లతో పాటు హరిస్ రౌఫ్‌లను అభిషేక్ శర్మ చితక్కొట్టాడు. అతనికి పోటీగా శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగడంతో పవర్ ప్లేలో భారత్ వికెట్ నష్టపోకుండా 69 పరుగులు చేసింది. అనంతరం మరింత దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 24 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ సైతం బౌండరీలతో చెలరేగడంతో 8.4 ఓవర్లలోనే భారత్ 100 పరుగుల మార్క్ అందుకుంది.



### నో షేక్ హ్యాండ్..

హాఫ్ సెంచరీకి చేరువైన శుభ్‌మన్ గిల్‌ను ఫహీమ్ అష్రఫ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్(0) భారీ షాట్ ఆడబోయి వెనుదిరగ్గా.. వరుస బౌండరీలతో చెలరేగిన అభిషేక్ శర్మను అబ్రర్ అహ్మద్ పెవిలియన్ చేర్చాడు. బ్యాటింగ్‌కు వచ్చిన సంజూ తడబడ్డాడు. అతన్ని హరీస్ రౌఫ్ క్లీన్ బౌల్డ్ చేయగా.. హార్దిక్ పాండ్యాతో కలిసి తిలక్ వర్మ భారీ షాట్లతో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. మరోసారి పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు.

## ఆస్ట్రేలియా పర్యటనలో...

# భారత్ అండర్-19 జట్టు శుభారంభం

- తొలి వన్డేలో ఏడు వికెట్లతో విజయం
- అర్ధ శతకాలతో రాణించిన వేదాంత్ త్రివేది, అభిగ్యాన్ కుందు



వేదాంత్ త్రివేది



అభిగ్యాన్ కుందు

భారత్ అండర్-19 క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో శుభారంభం చేసింది. ఆసీస్ యువ జట్టుతో జరిగిన తొలి యూత్ వన్డేలో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆయుశ్ మాత్రే సారథ్యంలో మూడు యూత్ వన్డేలు, రెండు యూత్ టెస్టులు ఆడేందుకు భారత జట్టు ఆసీస్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా ఇరుజట్ల మధ్య బ్రిస్బేన్ వేదికగా ఆదివారం తొలి యూత్ వన్డే జరిగింది. ఇయాన్ హేలీ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. భారత బౌలర్ల దాటికి ఆసీస్ పరుగుల ఖాతా తెరవకుండానే ఓపెనర్లు అలెక్స్ టర్నర్ (0), సీమోన్ బడ్జ్ (0) వికెట్లు కోల్పోయింది. వీరిద్దరిని కిషన్ కుమార్ అవుట్ చేసి.. ఆసీస్కు ఆరంభంలోనే గట్టి షాకిచ్చాడు. ఇక మిగిలిన ఆసీస్ బ్యాటర్లలో స్టీవెన్ హొగాన్ 39, టామ్ హొగాన్ 41 పరుగులతో రాణించగా.. జాన్ జేమ్స్ 77 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్ కారణంగానే ఆసీస్ మెరుగైన స్కోరు చేయగలిగింది. నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 225 పరుగులు సాధించింది. భారత యువ బౌలర్లలో కిషన్ కుమార్, కనిష్క్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. హెనిల్ పటేల్ మూడు వికెట్లతో చెలరేగాడు. ఆర్ఎస్ అంబరీష్‌కు ఒక వికెట్ దక్కింది. అనంతరం ఆసీస్ నిర్దేశించిన 226 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టుకు ఆదిలోనే షాకులు తగిలాయి. ఆసీస్ పేసర్ చార్లెస్ లాచ్మండ్ పదునైన బంతులతో ఇండియన్ ఓపెనర్, కెప్టెన్ ఆయుశ్ మాత్రే (6), వన్ డౌన్ బ్యాటర్ విహాన్ మల్హోత్రా (9)లను సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం చేశాడు. అయితే, మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మాత్రం మరోసారి తన మార్కు చూపించాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. మొత్తంగా 22 బంతులు ఎదుర్కొన్న వైభవ్.. ఏడు ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 38 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో అతడికి తోడుగా నిలిచిన వేదాంత్ త్రివేది అర్ధ శతకం (61 నాటౌట్) తో ఆకట్టుకున్నాడు. ఇక వేదాంత్‌తో పాటు అభిగ్యాన్ కుందు కూడా దుమ్ములేపాడు. 74 బంతుల్లోనే ఎనిమిది ఫోర్లు, ఐదు సిక్సర్ల సాయంతో 87 పరుగులతో కుందు అజేయంగా నిలిచాడు.

వేదాంత్‌తో కలిసి టీమిండియాను కుందు విజయతీరాలకు చేర్చాడు. 30.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 227 పరుగులు సాధించిన భారత్.. ఆసీస్ జట్టును ఏడు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. అభిగ్యాన్ కుందు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

## ప్రపంచ స్పీడ్ స్కేటింగ్‌లో రెండు స్వర్ణాలు

# చరిత్ర సృష్టించిన ఆనంద్‌కుమార్

నార్వే వేదికగా జరిగిన ప్రపంచ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్ షిప్‌లో భారత అథ్లెట్ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. ఆదివారం నిర్వహించిన 42 కి.మీ మెన్స్ మారథాన్‌లో స్వర్ణం గెలిచాడు. అంతకుముందు 1000 మీటర్ల స్ప్రింట్‌లోనూ స్వర్ణం, 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్యం నెగ్గాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా రికార్డు నమోదు చేశాడు. అలాగే మూడు పతకాలు సాధించిన ఏకైక భారత అథ్లెట్ కూడా ఇతనే. 1000 మీటర్ల స్ప్రింట్‌తో పోలిస్తే 42 కి.మీ మారథాన్ చాలా కష్టమైంది. అద్భుతమైన నైపుణ్యాలు ఉంటే కానీ ఇందులో విజయం సాధించలేరు. సుదీర్ఘంగా సాగే రేసును వ్యూహాత్మకంగా పూర్తి చేయాలి. ఇందులో తన సత్తా ఏంటో వేల్‌కుమార్ ప్రపంచానికి చూపించాడు.



## బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో

# మిథున్ మన్హాస్



మరో వారం రోజుల్లో భారత క్రికెట్ బోర్డు వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) జరగనున్న నేపథ్యంలో బీసీసీఐ అధ్యక్షుడిగా అనూహ్యంగా కొత్త పేరు తెరమీదికొచ్చింది. ఈ సమావేశంలో కొత్త అధ్యక్షుడిగా ఎవరు వస్తారో తేలనుంది. అయితే, ఈ రేసులో తొలుత క్రికెట్ దిగ్గజాల పేర్లు వినిపించాయి. ఒకసారి సచిన్ టెండూల్కర్‌కు అవకాశం కల్పిస్తారనే ప్రచారం సాగింది. కానీ, ఆయన టీమ్ ఆ వార్తలను ఖండించింది. అనిల్ కుంబ్లే లేదా రాహుల్ ద్రవిడ్.. ఇలా మాజీల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఏదీ ఖరారు కాకముందే తాజాగా మరో మాజీ క్రికెటర్ ఈ జాబితాలో చేరాడు. అయితే, అతడు ఇంతవరకు దేశవాళీలో తప్ప.. అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఆడకపోవటం గమనార్హం. ఈ విషయమై శనివారం బీసీసీఐ పెద్దలు సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన మిథున్ మన్హాస్ పేరు తాజాగా బీసీసీఐ అధ్యక్ష పదవికి తెరపైకి వచ్చింది. ఆయనతోపాటు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురామ్ భట్ పేరు కూడా వినిపిస్తోంది. అయితే, పీటీఐ వార్తల ప్రకారం.. మన్హాస్ పేరే ప్రముఖంగా వినిపిస్తోంది. ఇప్పటికే ఆయన దరఖాస్తు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ బీసీసీఐ అధ్యక్ష రేసులో ఉన్న మాజీ క్రికెటర్లందరూ అంతర్జాతీయ మ్యాచులు ఆడిన వారే కావడం గమనార్హం. కానీ, మిథున్ మాత్రం టీమ్ ఇండియా తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎక్కువగా దేశవాళీ క్రికెట్‌కే పరిమితమైన 45 ఏళ్ల మిథున్.. మొత్తం 157 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 9,714 పరుగులు చేశాడు. చైన్నై సూపర్ కింగ్స్ తరపున ఐపీఎల్లోనూ ఆడాడు. అయితే, అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేయకుండానే అతడి కెరీర్ ముగిసిపోయింది. జమ్ముకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌కు డైరెక్టర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాడు. బీసీసీఐ అధ్యక్ష రేసులో వినిపించిన మరో పేరు రఘురామ్ భట్. సెప్టెంబర్ 30 వరకు ఆయన కర్ణాటక బోర్డు అధ్యక్షుడిగా పదవిలో ఉంటారు. వచ్చే రాష్ట్ర బోర్డు ఎన్నికల్లో ఈసారి ఆయన పోటీపడటం లేదని తెలుస్తోంది. బీసీసీఐ అధ్యక్షుడిగా ఆయన కూడా పోటీ పడుతున్నట్లు సమాచారం. శనివారం జరిగిన బీసీసీఐ సమావేశంలో వీరిద్దరిపైనే ఎక్కువగా చర్చ సాగినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. అయితే, సెప్టెంబర్ 28న జరగబోయే ఏజీఎంలో క్యాబ్ తరపున హాజరయ్యే సౌరభ్ గంగూలీ, పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధిగా వచ్చే హర్భజన్ సింగ్ ఈ మీటింగ్‌కు హాజరుకాలేదు. బీసీసీఐ బోర్డులో మాజీ వికెట్ కీపర్ కిరణ్ మోరెకు అవకాశం ఇస్తారనే వార్తలూ వచ్చాయి. చివరికి బీసీసీఐ అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి.

బోర్డు నిబంధనల ప్రకారం 70 ఏళ్లు నిండిన వారు అధ్యక్ష పదవిలో కొనసాగకూడదు. దీంతో ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఇటీవలే 70వ పడిలోకి అడుగుపెట్టినందున.. నిబంధనలకు లోబడి రాజీనామా చేశారు. బిన్నీ స్థానంలో బోర్డు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవేళ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఖరారైతే.. టీమిండియాకు ఆడకుండానే బాస్ అయిన తొలి క్రికెటర్‌గా చరిత్రకెక్కుతాడు.

# ఓజీతో సాహోకి లింకా?



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన "ఓజి" కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. భారీ హైప్‌ని సొంతం చేసుకున్న సినిమా ఎలాంటి ట్రైలర్ లేకుండానే ఇప్పటికే రికార్డులు సెట్ చేసింది. అయితే కొన్నాళ్ల క్రితం -ఓజీకి సాహోతో లింక్ ఉందన్న కథనాలు వినిపించాయి. కారణంగా -రెండు చిత్రాలకీ దర్శకుడు సుజీత్ కావడమే అనుకున్నారు. దీనిపై ఎలాంటి క్లారిటీ లేకపోవడంతో ఆ విషయం జనం మర్చిపోయారు. కానీ ఇప్పుడు రెబల్ స్టార్ ప్రభాస్ సర్‌ప్రైజ్ ఉండొచ్చన్న కథనాలు మళ్లీ బలంగా వినిపిస్తున్నాయి. అయితే అది సినిమాకి ప్రభాస్ అందించే సహకారమా? లేక నిజంగానే సాహెూతో లింక్ ఉందా? అనేది ఇప్పుడు ఎగ్జైటెడ్‌గా మారింది. స్ట్రాంగ్ బజ్ ఏంటంటే.. ఇప్పుడు ఈవెంట్‌కి ప్రభాస్ వచ్చే ఛాన్స్ ఉందంటూ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. మరి ప్రభాస్‌కి ఓజీకి లింక్ ఎలా? అనేది వేచి చూడాల్సిందే.

# బాలయ్య కథలో మాఫియా బ్యాక్‌డ్రాప్



బాలయ్యబాబు ప్రస్తుతం వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్‌వంటి చిత్రాలతో వరుస హిట్లు అందుకుని ఫుల్‌ఫామ్‌లో ఉన్నారు. ప్రస్తుతం బోయపాటి శ్రీనుతో 'అఖండ-2' సినిమా చేస్తున్నారు. అలాగే, గోపీచంద్ మలినేని బాలయ్య కాంబోలో మరో మూవీ రానుంది. గోపీచంద్ మలినేని ఈ చిత్రానికి సంబంధించిన మొత్తం స్క్రిప్ట్‌ను పూర్తి చేసాడట. కాగా సెకండ్ హాఫ్‌లో ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు ఫుల్ ఎమోషనల్ సీక్వెన్స్ ఉంటాయని.. అందుకు తగ్గట్టు.. సెకండ్ హాఫ్‌లో బాలయ్య పాత్రపై ఓ ఫ్లాష్‌బ్యాక్‌ను ప్లాన్ చేస్తున్నారట. ఈ ఫ్లాష్ బ్యాక్‌లో బాలయ్య పాత్ర మాఫియా నేపథ్యంలో ఉంటుందన్నది టాక్. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు దీన్ని నిర్మించనున్నారు. ఈ సినిమా గురించి గోపీచంద్ మలినేని ఎక్స్ వేదికగా ఆ మధ్య స్పందిస్తూ.. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉండనుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని పోస్ట్‌లో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ నటించనున్న 111 ప్రాజెక్ట్ ఇది.

# యాక్షన్ సీక్వెన్స్ ప్రాక్టీస్‌లో సూర్య




తమిళస్టార్ హీరో సూర్య -వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా రానుంది. ఇప్పటికే చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇటీవలే లాంగ్ షెడ్యూల్‌ను వేగంగా పూర్తి చేశారు కూడా. తాజాగా మూవీ కొత్త షెడ్యూల్ కోసం రెడీ అవుతుంది. ఈ షెడ్యూల్ లో భారీ యాక్షన్ సీన్స్‌ను షూట్ చేయనున్నారు. సీన్స్ కోసం సూర్య స్టంట్స్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నాడట. ఇక ఈ సినిమాకు వెంకీ అట్లూరి 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఫిక్స్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా సినిమాలో అందాల భామ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తుండగా.. చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నిర్మిస్తోంది. ఇక సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. డిఫరెంట్ కాంబోలో వస్తున్న సినిమా ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో అందుకుంటుందో చూడాలి. సూర్య ప్రాజెక్టుపై మాత్రం భారీ అంచనాలే ఉన్నాయి.

# రాజమౌళి ప్రాజెక్టులో రణబీర్..?



దర్శకుడు రాజమౌళి -మహేష్‌బాబు సినిమాను హాలీవుడ్‌స్థాయిలో నిర్మించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. సినిమా సెకండ్ హాఫ్‌లో ఓ స్పెషల్ ఎపిసోడ్ ఉందట. ఈ ఎపిసోడ్ కోసం రాజమౌళి స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్టు టాక్. ఈ రోల్ కోసం ఓ బాలీవుడ్ స్టార్ హీరోని ఎంపిక చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నాడట. ఆ హీరో రణబీర్ కపూర్ అని ఇండూస్ట్రీలో వినిపిస్తోంది. అయితే, అధికారికంగా ఎక్కడా కన్ఫర్మేషన్ లేదు. ఇక రీసెంట్‌గా కెన్యా షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రస్తుతం కొత్త షెడ్యూల్ కోసం సన్నద్ధమవుతోంది. ఈ షెడ్యూల్ కోసం కాశీ క్షేత్రానికి సంబంధించిన భారీ సెట్‌ను కూడా వేయనున్నారు. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్‌కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ రాశాను' అంటూ చెప్పుకొచ్చారు. కాబట్టి రాజమౌళి-మహేష్ సినిమా ఒక అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఉండబోతుంది. ఈ చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు సమకూరుస్తున్నారు.

# స్పిరిట్ ప్రాజెక్టులో మమ్ముట్టి?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్‌లో భారీ అంచనాలున్న సినిమా 'స్పిరిట్'. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న సినిమా పవర్‌ఫుల్ కాప్ స్టోరీ అన్నది తెలిసిందే. అయితే, సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? ఎప్పుడు రిలీజ్ కానుంది? అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా గురించి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సినిమా కోసం సీనియర్ హీరోనీ తీసుకునే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. మలయాళ సీనియర్ హీరో మమ్ముట్టిని తీసుకోవాలని చూస్తున్నారట. మరి ఈ కథనాల్లో వాస్తవమెంతో చూడాలి. మూవీలో త్రిప్తి దిమ్రిని తీసుకున్న విషయం తెలిసిందే. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో సందీప్ రెడ్డి మ్యూజిక్ సిట్టింగ్స్ పూర్తి చేశాడు. చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీస్థాయిలో నిర్మించనున్నాయి. 'స్పిరిట్' మెయిన్ కథాంశమే కొత్తగా ఉంటుందని.. సందీప్‌రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందన్న టాక్ లేకపోలేదు. సినిమాపై ప్రభాస్ ఫ్యాన్స్ భారీ హోప్స్‌తో ఉన్నారు.

# ఓటీటీకి.. ఫహాద్ రొమాంటిక్ కామెడీ



ఫహాద్ ఫాజిల్ హీరోగా నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'ఓడుం కుతిర చాదు కుతిర'. కల్యాణి ప్రియదర్శన్, రేవతి పిళ్లై హీరోయిన్లు. ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఆదివారం ఖరారైంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈనెల 26నుంచి స్ట్రీమింగ్ కానుంది. మలయాళం, తమిళం, కన్నడ, తెలుగు, హిందీలో స్ట్రీమింగ్ అవుతుందని సదరు సంస్థ వెల్లడించింది.

అభి (ఫహాద్ ఫాజిల్), నిధి (కల్యాణి ప్రియదర్శన్) కాబోయే దంపతులు తమ ఎంగేజ్‌మెంట్ రోజు గుర్రంపై రాజులా రావాలని అభికి చెబుతుంది నిధి. ఆమె కోరిక మేరకు గుర్రంపై వచ్చిన అభి.. ఊహించని విధంగా దానిపైనుంచి కిందపడిపోతాడు. తీవ్ర గాయంతో కోమాలోకి వెళతాడు. కుటుంబ సభ్యుల ఒత్తిడితో మరొకరిని వివాహం చేసుకునేందుకు నిధి అంగీకరిస్తుంది. అదే సమయంలో అభి పూర్తిగా కోలుకుంటాడు. ఎంత ప్రయత్నించినా నిధి తనకు దగ్గరకాదని గ్రహించిన అభి.. కొత్త జీవితం కోసం బెంగళూరు వెళతాడు. అక్కడ ఓ అమ్మాయి పరిచయంతో అతడి లైఫ్‌లో వచ్చిన మార్పేంటి? ఆమెనే పెళ్లి చేసుకున్నాడా? తిరిగి నిధి అతడి జీవితంలోకి వచ్చిందా? తదితర అంశాలతో దర్శకుడు అల్తాఫ్ సలీమ్ వినోదాత్మకంగా చిత్రాన్ని రూపొందించారు. మలయాళంలో ఆగస్టు 29న థియేటర్లలో విడుదలైంది.

# పీఎంవోనుంచి ఫోన్.. కలేమో అనుకున్నా



ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికయ్యారంటూ ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఫోన్‌కాల్ వస్తే నమ్మలేకపోయానని ప్రముఖ నటుడు మోహన్‌లాల్ తెలిపారు. కలలో ఉన్నానేమో అనుకుని ఆ విషయాన్ని మరోసారి చెప్పమన్నానని ఆ ఆనంద క్షణాలను గుర్తుచేసుకున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా చిత్ర పరిశ్రమకు మోహన్‌లాల్ చేసిన సేవలకుగాను దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి ఎంపిక చేసినట్టు కేంద్రం శనివారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

2023 సంవత్సరానికిగానూ ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో మోహన్‌లాల్ మాట్లాడారు.

"ఇది మలయాళ సినిమాకు వచ్చిన అవార్డు. నిజాయతీగా పని చేయడంతోపాటు భగవంతుడి ఆశీస్సులవల్లే ఈ పురస్కారం దక్కిందనుకుంటున్నా.

నన్ను అభిమానించే వారందరికీ ఈ అవార్డు చెందుతుంది. సినిమా తప్ప నాకు పెద్ద డ్రీమ్స్ లేవు" అంటున్నారు మోహన్‌లాల్. 'ఎంతోమంది గొప్ప వ్యక్తులు ప్రయాణించిన దారిలోనే నేనూ నడిచా. నేనేం సాధించినా దానికి కారణం వారే. 48 ఏళ్ల నా ప్రయాణంలో నేను కలసి పని చేసిన కొందరు ఇప్పుడు లేరు. కానీ, ఆ జ్ఞాపకాలెప్పుడూ నాతోనే ఉంటాయి. ఫలానా పాత్రలోనే నటించాలని ఎప్పుడూ అనుకోను. కథ, కాంబినేషన్‌పైనే ఆసక్తి చూపిస్తా.

ప్రేమ్‌నజీర్, అమితాబ్ బచ్చన్, శివాజీ గణేశన్‌లాంటి వారితో కలసి నటించడం గొప్ప అనుభూతి" అని మోహన్‌లాల్ అన్నారు. 'దృశ్యం 3' చిత్రీకరణ సోమవారం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఈనెల 23న ఢిల్లీలో జరిగే 71వ జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు.

**లాలెటన్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, టాలీవుడ్ ప్రముఖ హీరోలు చిరంజీవి, ఎన్టీఆర్.. మోహన్‌లాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దాదా ఫాల్కే అవార్డు మోహన్‌లాల్‌కు సముచిత గౌరవమని చంద్రబాబు పేర్కొన్నారు. "మై డియర్ మోహన్‌లాల్ హృదయపూర్వక శుభాకాంక్షలు.

నటుడిగా మీ సుదీర్ఘ ప్రస్థానం, మీరు పోషించిన పాత్రలు భారతీయ చిత్ర పరిశ్రమను సుసంపన్నం చేశాయి. దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం మీకు అసలైన గుర్తింపు" అని చిరంజీవి కొనియాడారు. "లెజండరీ మోహన్‌లాల్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఇండియన్ సినిమా ఐకాన్‌కు తగిన గుర్తింపు ఇది" అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.